Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ Vijayawada

సంపుటి:14 సంచిక:94 ఆదివారం ఆగష్టు 17, 2025 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :8 వెల: 3 రూ

Vol.No.14 Issue No.94 Sunday 17 August 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 8 Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

ప్రజాభూమి కావలెను ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్ 95021 16677







# ధర్మవరంలో ఉగ్రవాద కదలికలు!

❖ అనుమానిత నూర్ మహమ్మద్ అరెస్ట్ ❖ సత్య సాయి జిల్లాలో కలకలం ❖ దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏ, ఐబీ ❖ స్థానిక పోలీసుల సహకారంతో మూడు రోజుల క్రితం అనుమానితుడు అరెస్ట్

ప్రజాభూమి, రాయలసీమ ప్రత్యేక ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఉగ్రవాద కదలికలు బయట పడ్డాయి. ఉగ్రవాద సంస్థ అధినేత జైషే సంబంధాలు ఉన్నట్లు స్థానిక పోలీసుల సహకారంతో నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటన సత్యసాయి జిల్లాలో కలకలం రేపింది. ధర్మవరంలోని మార్కెట్ వీధిలో ఉన్న సల్మాన్ హోటల్లో (బిర్యాని సెంటర్) వంట మనిషిగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్నేళ్లుగా ధర్మవరంలో నివాసం ఉంటున్న ఈ వ్యక్తి అరెస్ట్ అనంతరం పట్టణంలో ఉన్న వారి నివాసంలో పోలీసులు శనివారం విశితంగా సోదాలు చేశారు. ఈ సందర్భంగా 16 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

మిగతా 2లో

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరం ఒప్పుకున్న డాక్టర్ నమ్రత



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డాక్టర్ నమ్ర త, విచారణలో తన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడిం చారు. సరోగసీ ముసుగులో ఆమె నడిపిన శిశువుల క్రయవిక్రయాల దందాకు సంబంధించిన షాకింగ్ నిజాలు ఆమె వాం గ్మూ లంతో బయటపడ్డాయి.తనపై గతంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆమె ఒప్పుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపి, నెట్‌వర్క్‌లోని ఇతర సభ్యులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.



## మీ మాటలు నా మనసును తాకాయి.. మోదీ, చంద్రబాబుకు రజినీ థ్యాంక్స్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదు దశాబ్దాలు పూర్తయ్యాయి. ఆయన నటించిన 'అపూర్వ రాగంగల్' చిత్రం 1975, ఆగస్టు 15న విడుదలైంది. తొలి సినిమాతోనే తన మార్క్ చూపించిన రజినీకాంత్ 50 ఏళ్లుగా అప్రతిహతంగా దూసుకుపోతూనే ఉన్నారు. దేశ విదేశాల్లో కోట్లాది మందిని అభిమానులుగా మార్చుకుని వారికి ఆరాధ్యుడయ్యారు. రజినీకాంత్ 50 సినీ కెరీర్ పూర్తి చేసుకోవడంతో ఎంతో మంది సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. వీరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారు.

మిగతా 2లో

## రజినీ క్రేజ్ నెక్స్ట్ లెవల్: పవన్ కళ్యాణ్



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-
సూపర్ స్టార్ రజనీకాంత్ సినీ రంగ ప్రవేశం చేసి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తనదైన శైలిలో స్పందించారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్ కి ఈ సందర్భంగా ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తరాలు మారుతున్నా రజనీకాంత్ అంటే.. సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదని చెప్పారు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న అగ్రశ్రేణి కథానాయకుడు రజనీకాంత్ అని కొనియాడారు.

మిగతా 2లో





## భావితరాలకు స్ఫూర్తి..అణగారిన వర్గాల ఆశాజ్యోతి కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్న

❖ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ❖ రాజమహేంద్రవరం వై జంక్షన్ లో ఘనంగా ప్రజా బాంధవుడు గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ❖ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మంత్రి కందుల దుర్గేష్ ❖ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న జయంతి వేడుకలను జీవో నెం.83 ద్వారా అధికారికంగా నిర్వహించుకునే అవకాశం కల్పించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారాలోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్ ❖ లచ్చన్న ఆశయాల సాధనకు కృషి చేస్తున్న గౌడ, శెట్టిబలిజ సంక్షేమ సంఘాలను అభినందించిన మంత్రి దుర్గేష్

ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం:
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా రాజీ పడకుండా బడుగు, బలహీన వర్గాలకు దిక్సూచిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తిదాయకమైన జీవిత చరిత్రను భావి తరాలకు తెలపాల్సిన అవసరముందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్వాతంత్ర్య సమరం, రాజకీయ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించిన కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం రాజమహేంద్రవరం వై జంక్షన్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు.తెలుగు జాతికి గర్వకారణమైన సర్దార్ గౌతు లచ్చన్న లాంటి గొప్ప వ్యక్తి జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్నను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.గౌతు లచ్చన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న రాజమండ్రి గౌడ, శెట్టి బలిజ సంఘానికి అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్యం ముందు, తర్వాత ప్రజలను ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి గౌతు లచ్చన్న జయంతిని జీవో నంబర్ 83 ద్వారా అధికారికంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించుకునే అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి

మిగతా 2లో

## అమరావతి'ని లేపడానికి 'పొన్నూరు' ను ముంచేశారు

❖ ప్రభుత్వ చర్యలపై అంబటి మురళీకృష్ణ వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పొన్నూరు ❖ నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ ప్రెస్‌మీట్ ❖ రాజధాని అమరావతి ప్రాంతం మునిగిపోవద్దని కుట్ర.. ❖ కొండవీటి వరద నీటిని గుంటూరు, కృష్ణా, అప్పాపురం ఛానళ్లకు మళ్లించారు... ఫలితంగా వరద ఉధృతి పెరిగి కాల్వలకు గండ్లు.. ❖ పొన్నూరు నియోజకవర్గంలో 72 వేల ఎకరాల్లో పంట మునక.. ❖ తీవ్రంగా నష్టపోయిన రైతులు.. ❖ ప్రభుత్వ చర్య అనైతికం.. ప్రెస్‌మీట్‌లో అంబటి మురళీకృష్ణ వెల్లడి





ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
రియల్ ఎస్టేట్ మాయలో పడి కళ్లు మూసుకుపోయిన ప్రభుత్వం అమరావతిని బతికించుకోవడం కోసం కొండవీటి వాగు వరద నీటిని కృష్ణా, గుంటూరు, అప్పాపురం ఛానళ్లకు మళ్లించి పొన్నూరులో పొలాల ముంపునకు కారణమైందని వైయస్సార్‌సీపీ పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆక్షేపించారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, అందుకు వారు ప్రభుత్వాన్ని ఎప్పటికీ క్షమించరని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అంబటి మురళీకృష్ణ చెప్పారు.ప్రెస్‌మీట్‌లో అంబటి మురళీకృష్ణ ఇంకా ఏం మాట్లా డారంటే.. చోద్యం చూస్తున్నారు ప్రభుత్వ కుట్ర వల్ల పొన్నూరు నియోజకవర్గంలో రైతులు తీవ్రంగా నష్టపోయినా మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం రివ్యూ చేసి ఎన్యుమరేషన్ చేయించకుండా చోద్యం చూడటం బాధాకరం.

మిగతా 2లో



## నేడు 'ఓటు అధికార్ యాత్ర'ను చేపట్టనున్న రాహుల్

పాట్నా : ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా, ప్రజల ఓటు హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదివారం (ఆగస్టు 17) 'ఓటు అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు.

మిగతా 2లో



## కొనసాగుతున్న అల్పపీడనం రాబోయే 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
దక్షిణ ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. అలాగే సోమవారం నాటికి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వచ్చే మూడ్రోజుల పాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

మిగతా 2లో



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా

మోసం చేయడంలో చంద్రబాబుది మాష్టర్స్ డిగ్రీ :వరుదు కళ్యాణి ఫైర్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:
నాడు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం నేడు ఫ్రీ బస్సు పథకానికి అడుగడుగునా షరతులు విధించడంపై వైయస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా మండిపడ్డారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... దుర్గమ్మ సాక్షిగా హామీ ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని స్త్రీ వంచనగా మార్చివేశారని మండిపడ్డారు. కేవలం 5 రకాల బస్సులకే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేయడాన్ని ఆక్షేపించారు.ఆమె ఇంకా ఏమన్నారంటే..పచ్చి అద్దాలతో మోసం చేసిన కూటమి ప్రభుత్వం :మహిళా సాధికారత కోసం ఉచిత బస్సు ప్రయాణంపెద్ద, పెద్ద హెడ్డింగులతో అని పత్రికల్లోనూ,

మిగతా 2లో

## ఆగస్టు 18న ట్రంప్‌తో భేటీ కానున్న జెలెన్‌స్కీ

వాషింగ్టన్ : సోమవారం (ఆగస్టు 18) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నట్లు, రష్యాతో జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడానికి చర్చలు జరపనున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్‌స్కీ శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 'సోమవారం వాషింగ్టన్‌లో నేను అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలవనున్నాను. రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికడానికి సంబంధించిన వివరాలపై మేము చర్చించనున్నాం. ట్రంప్ పంపిన ఈ ఆహ్వానానికి నేను కృతజ్ఞుడిని' అని జెలెన్‌స్కీ అన్నారు.



# ప్రజాభూమి

ఆదివారం ,ఆగస్టు 17, 2025




# సంపాదకీయం

## ఎర్ర కోట నుంచి మోడీ స్పీచ్.. బిగ్ సౌండ్ మిస్ !



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశానికి 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్ర కోట నుంచి ప్రసంగించారు సుదీర్ఘంగా ఆయన ఈసారి స్పీచ్ ఇవ్వడం విశేషం. అంతే కాదు ఆయన గతంలో ఇచ్చిన లెగ్తీ స్పీచ్ రికా ర్డుని ఆయనే బద్ధలు కొట్టడం విశేషం. అయితే ఈ స్పీచ్ లో ఏముంది అని ఇపుడు అంతా తరచి చూస్తున్నారు. ఇక వామ పక్ష పార్టీలకు అయితే మోడీ స్పీచ్ ఏమాత్రం నచ్చలేదు. దాంతో వారు విమర్శలు చేస్తున్నారు. ప్రధాని స్పీచ్ లోకి ఆర్ఎస్ఎస్ ఎలా వచ్చింది అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నిస్తు న్నారు. దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ కి ఏ మాత్రం సంబం ధం లేదని కూడా ఆయన తేల్చి చెప్పారు. అయినా దేశం కోసం ఎంతో మంది త్యాగాలు చేశారని అల్లూరి, భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్ వంటి వారి పేర్లు ఎందుకు ప్రస్తావించలే దని కూడా ప్రశ్నిం చారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎన్నో పోరాటాలు చేసింది కాంగ్రెస్ సీపీఐ అని ఆయన స్పష్టం చేశా రు. అయితే ఆ పార్టీల గురించి ఆనాటి నాయకుల గురించి చెప్పకుండా ఆర్ఎస్ఎస్ ని పొగడడం ఎందుకు అని నిలదీ శారు. మాటకు వస్తే చాలు భారత్ పాకిస్తాన్ ల మధ్య యుద్ధాన్ని తాను ఆపాను అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారని వామపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక భారత్ మీద పెత్తనం చేయడానికి ట్రంప్ చూస్తున్నారని భారత్ ఎక్కడ ఏ వస్తువులు దిగుమతి చేసుకోవాలో ఆయనే నిర్ణయిస్తున్నారని మండిప డుతున్నారు. భారత దేశం ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్టేలా ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ఉన్నాయని విమర్శిస్తున్నారు. అయినా సరే మోడీ ఏమీ మాట్లాడక పోవడం బాధకరమని ఎత్తి చూపుతున్నారు. భారత్ పాక్ ల మధ్య యుద్ధాన్ని ఇప్పటికి 30 సార్లు ట్రంప్ అంటూంటే ఒక్కసారి అయినా ఆయన పేరు చెప్పి గట్టిగా మోడీ ఎందుకు ఖండించలేకపోతు న్నారని ప్రశ్నిస్తున్నారు. ఎర్ర కోట మీద నుంచి మోడీ చేసిన ప్రసంగంలో సైతం ట్రంప్ ప్రకటనల మీద ధీటైన జవాబును అంతా ఆశించారని కానీ అలాంటిది ఏదీ లేకుండా పోయిందని అంటున్నారు.మరో వైపు చూస్తే దేశంలో పేదరికం తగ్గిందా లేక పెరిగిందా అని ప్రధాని స్పీచ్ తరువాత విమర్శలు చర్చలు కూడా సాగుతున్నాయి. తన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదరికం తగ్గిందని ప్రస్తావించారని అయితే ఈ రోజుకీ యాభై కోట్ల మందికి బియ్యం, గోధుమలను ఉచితంగా రేషన్ కార్డుల మీద ఎలా పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నిస్తున్నారు. పేదరికం ఉండబట్టే కదా అని అంటున్నారు. పేదరికం ఒక వైపు ఒప్పుకుంటూనే మరో వైపు బాగా తగ్గిందని చెప్పడం అయోమ యానికి దారి తీస్తోందని అంటు న్నారు. మొత్తం మీద చూస్తే కనుక మోడీ ప్రసంగం అనుకున్న వాడి వేడిగా లేదని అమెరికా పెద్దన్నకు అది గట్టిగా తాకేలా లేదని వామపక్ష నాయకులు అంటున్నారు అంతే కాకుండా దేశంలో అనేక మౌలికమైన సమస్యల విషయంలో కూడా మాట్లాడి ఉండాల్సింది అని అంటున్నారు. అయితే ఆర్ఎస్ఎస్ గురించి జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ గురించి ప్రతిష్టాత్మకమైన ఎర్ర కోట నుంచి మోడీ ప్రస్తావించడం పట్ల కుడి భావజాలం బలంగా నమ్మిన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ అద్భుతమైన ఎన్జీవో సంస్థ అని వారు గుర్తు చేస్తున్నారు. అలాగే దేశం కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం చేసారు అని గుర్తు చేస్తున్నారు. వారి పేర్లు స్వాతంత్ర్య వేళ చోటు చేసుకోవడం మంచి పరిణామమే అని అంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

## ధర్మవరంలో ఉగ్రవాద కదలికలు!

అలాగే అతని సోషల్ మీడియా అకౌంట్లో పైన ఎన్ఐఏ, ఇంటలిజెన్స్ బ్యూరో లోతుగా దర్యాప్తు చేస్తున్నాయి. కొన్ని రోజులుగా ఇతనిపై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు మూడు రోజుల క్రితం స్థానిక పోలీసుల సహకారంతో హోటల్లో ఉన్న నూర్ మొహమ్మద్ ను అదుపులోకి తీసుకున్నారు. ధర్మవరంలోని డిఎస్పీ కార్యాలయంలో విచారణ చేసినట్లు, అనంతరం రహస్య స్థలంలో ఉంచి విచారణ వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. సిమ్ కార్డులతో పాటు ఉగ్రవాదానికి సంబంధించిన సాహిత్యం, పాకిస్తాన్ తో ఉన్న సంబంధాలకు సంబంధించి ఆధారాలను స్థానిక పోలీసులు సేకరించారు. స్థానిక ఇన్చార్జి డి.ఎస్.పి. నర్సింగప్ప మీడియాతో మాట్లాడుతూ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో నూర్ మహమ్మద్ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇతని కదలికలు, ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి? ఎప్పటినుంచి ఉన్నాయి? ఏం చేయాలనుకుంటున్నారు? ఇంకా ఎంతమంది ఉన్నారు? అన్న విషయాలపైన విచారణ సాగుతున్నదని, పూర్తి వివరాలు సేకరించిన అనంతరం విలేకరులకు వెల్లడిస్తామన్నారు. కాగా ధర్మవరంలో వందల సంఖ్యలో బంగ్లాదేశ్ చెందినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే మరో వ్యక్తి కూడా ప్రమేయం ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. అంతేకాకుండా ఓ పాకిస్తానీ మహిళ కూడా ధర్మవరం పట్టణంలో ఉన్నట్లు పోలీసులు సమాచారం సేకరించినట్లు తెలిసింది. అయితే, ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నవారు ఎంతమంది ఉన్నారు? ఎక్కడెక్కడ ఉన్నారు? అనే కోణంలో పోలీసులు విచారణ సాగిస్తున్నారు. కాగా ఆరు నెలల క్రితమే అతని భార్య, తన నలుగురు పిల్లలతో కలిసి నూర్ మొహమ్మద్ నుంచి విడిపోయినట్లు మీడియాకు తెలిపింది. అయితే తన కొడుక్కి ఎలాంటి సంబంధాలు లేవని నిందితుడి తల్లి వాపోయింది. కాగా లోతైన విచారణతో విషయాలను వెల్లడిస్తామని పోలీసులు చెబుతున్నారు.

## మీ మాటలు నా మనసును తాకాయి.. మోదీ, చంద్రబాబుకు రజినీ థ్యాంక్స్

'సినీ ప్రపంచంలో 50 వసంతాలు పూర్తిచేసుకున్న రజినీకాంత్‌కి నా హృదయపూర్వక అభినందనలు. ప్రతిష్ఠాత్మకంగా సాగిన ఆయన సినీ ప్రయాణం కోట్లాది మంది ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. ఆయన పోషించిన విభిన్నమైన పాత్రలు అందరికీ చేరువయ్యాయి. రాబోయే రోజుల్లో కూడా ఆయన ఆరోగ్యంగాను, ఆనందంగా ఉంటూ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను' అని మోదీ ట్వీట్ చేశారు. మోదీ ట్వీట్‌కి రజినీకాంత్ స్పందిస్తూ.. 'నేను ఎప్పటినుంచో అత్యంత గౌరవంగా భావించే నాయకుడి నుంచి ఈ శుభాకాంక్షలు అందుకోవడం నాకు నిజమైన గౌరవం. మీ ప్రేమ, ఆప్యాయతకు మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నా.. జైహింద్' అని ట్వీట్ చేశారు. రజినీకాంత్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ 'సూపర్‌స్టార్ రజినీకాంత్ సినీ రంగంలో 50 అద్భుతమైన సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. తన విశిష్టమైన సినీ ప్రయాణంలో ఆయన కోట్లాదిమందిని తన ఐకానిక్ నటనతో అలరించడమే కాకుండా, తన సినిమాలను సామాజిక అవగాహన పెంచే వేదికగా మార్చారు. సమాజంలో ఉన్న ముఖ్యమైన సమస్యలపై ఆలోచన రేపుతూ, అనేక జీవితాలను అర్థవంతంగా చేసిన ఆయన కృషి నిజంగా గర్వకారణం. ఈ అరుదైన విజయోత్సవ సందర్భంలో రజనీకాంత్ గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. చంద్రబాబు ట్వీట్‌కి స్పందించిన రజినీకాంత్... గౌరవనీయులు, ప్రియమైన చంద్రబాబు నాయుడు మీ ఆప్యాయమైన మాటలు, హృదయపూర్వక శుభాకాంక్షలు నా మనసుని తాకాయి. మీ శుభాకాంక్షలు నాకెంతో విలువైనవి. మీలాంటి ప్రేమ కలిగిన స్నేహితుల ప్రోత్సాహంతో సినీ రంగంలో మరింత ఉత్తమంగా రాణించడానికి ప్రయత్నిస్తాను' అని ధన్యవాదాలు తెలిపారు.

## రజినీ క్రేజ్ నెక్స్ట్ లెవల్: పవన్ కళ్యాణ్

నటుడిగా 5 దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారని ప్రశంసించారు.వెండి తెరపై 'సూపర్ స్టార్ రజనీ' అని టైటిల్ కనిపించగానే థియేటర్ ఏ విధంగా మార్మోగుతుందో పలుమార్లు తాను చెన్నైలో చూశానని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నటుడిగా ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రతినాయక పాత్ర పోషించినా.. కథానాయకుడిగా మెప్పించినా రజినీకాంత్ తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారంటూ ప్రశంసించారు.

## భావితరాలకు స్ఫూర్తి..అణగారిన వర్గాల ఆశాజ్యోతి కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్న

నారా లోకేష్ లకు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. గౌతు లచ్చన్న పేరు వింటేనే ఉద్యమానికి నిలువెత్తు రూపంగా నిలుస్తారని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. భారతదేశ రాజకీయాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన మహనీయులు గౌతు లచ్చన్న అని గుర్తుచేశారు.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 7 పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా నెగ్గారని, మంత్రిగా కూడా చేశారని వివరించారు. ప్రజల తరపున పోరాడిన ఘటనలు కోకొల్లలు అని వెల్లడించారు. కల్లుగీత కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకు కృషి చేశారని పేర్కొన్నారు. 96 సంవత్సరాల తన జీవిత కాలంలో రాష్ట్ర ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశారని నాడు పలాసలో ఒక్కడే అఖిల భారత కిసాన్ సభను నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. మెట్రిక్యులేషన్ చదువుతున్న సమయంలో మహాత్మా గాంధీజీ పిలుపుమేరకు ఉద్యమంలోకి అడుగుపెట్టారని, అనేక పర్యాయాలు ప్రజల కోసం జైలుకు వెళ్లారని, అలాంటి ఎందరో గొప్ప వ్యక్తుల త్యాగనిరతి వల్లే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గౌతు లచ్చన్నను సముచితంగా గౌరవించుకునేలా సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంతో రాబోయే రోజుల్లో జయంతి వేడుకలు మరింత అద్భుతంగా నిర్వహించుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. దేశ, రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకుడైన లచ్చన్న లాంటి నాయకుడి గొప్పతనాన్ని తెలియజేసే అవకాశాన్ని పొందుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా జోహార్ గౌతు లచ్చన్న అని మంత్రి కందుల దుర్గేష్ నినదించారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా

ప్రసార మాధ్యమాల్లో కూటమి ప్రభుత్వం ఊదరగొట్టింది. ప్రభుత్వం చేసిన హడావుడి చూసి రాష్ట్రంలో ఉన్న రెండున్నర కోట్ల మంది మహిళలు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చని ఎంతో ఆశగా ఎదురు చూశారు. మహిళల ఆశల్ని కూటమి ప్రభుత్వం బస్సు టైర్ల కింద తొక్కిపడేసింది.మహిళలు పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నాడు కూటమి ప్రభుత్వం మహిళలను దారుణంగా మోసం చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలోనూ, ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ మహిళలకు రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం కూటమి పార్టీలు ఊదరగొట్టాయి. తీరా ఇప్పుడు అమల్లోకి వచ్చేసరికి ఉచిత బస్సు కొన్ని ప్రాంతాలకే పరిమితం అంటూ షరతులు విధించి మహిళలను దారుణంగా మోసం చేశాయి. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ లోకేష్ ఇంత దారుణంగా మోసం చేయడం సమంజసమా? గతంలో రాష్ట్రంలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇదే దుర్గమ్మ పాదాల చెంత హామీ ఇచ్చారా? లేదా? ఇంత పచ్చి అబద్ధాలు చెప్పి.. మహిళలు మోసం చేయడం అత్యంత దుర్మార్గం.స్త్రీ శక్తి. కండిషన్స్ అప్లై:ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా కిరీటాలు పెట్టుకున్న కూటమి నేతలంతా మీ మేనిఫెస్టో చూడండి. ఆ రోజు మీరు చెప్పిందేమిటి? ఇవాళ చేసిందేమిటి? రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పారు. ఇప్పుడేమో 16 రకాల బస్సులంటే కేవలం 5 రకాల బస్సుల్లోనే ఉచిత ప్రయాణం, మిగిలిన బస్సుల్లో లేదు అని చెబుతున్నారు. అది కూడా రకరకాల మాటలు మాట్లాడుతున్నారు. ఒకసారి 6,700 బస్సుల్లో ఉచిత ప్రయాణం అని చెబుతున్నారు. మరోసారి 8,300 బస్సులలో ఉచిత ప్రయాణం అని పదే, పదే మాట మారుస్తున్నారు. జిల్లాల పరిధిలో తిరిగే బస్సుల్లోనే ఉచిత ప్రయాణం ఇచ్చారు. ఇది మహిళలను దారుణంగా మోసం చేయడమే కదా? సూపర్ హిట్ కాదు. అట్టర్ ఫ్లాప్:ఇన్ని ఆంక్షలతో ఇచ్చిన ఈ పథకానికి మరలా స్త్రీశక్తి అని గొప్ప పేరు పెట్టి మోసం చేస్తున్నారు. మీరు ఇచ్చింది స్త్రీ శక్తి కాదు, స్త్రీ వంచన అని రాష్ట్రంలో మహిళలందరికీ అర్థం అయింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉచిత బోగస్ ప్రయాణంగా మార్చేశారు. మీరు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ప్రచారం చేసుకుంటున్నారు.

## అమరావతి'ని లేపడానికి 'పొన్నూరు' ను ముంచేశారు

మొదటిపేజీ తరువాయి

పంటలు మునిగి రైతులు నష్టపోయి వ్యవసాయానికి దూరమైతే పొలాలను రియల్ వెంచర్లుగా మార్చి రూ.3 వేల కోట్లు దోచుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాల్ల నరేంద్ర కుట్ర చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఎలాగూ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రాదని భావిస్తున్న నరేంద్ర, నియోజకవర్గ రైతాంగాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదవుతుందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. అయినా ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదు. మరోవైపు రాజధాని అమరావతి కోసం పొన్నూరు రైతులను కొండవీటి వరదనీటితో ముంచారు. పంటలు నీటమునిగి రైతులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నా మంత్రులు కానీ, కూటమి ఎమ్మెల్యేలు కానీ పొలాల వైపు కన్నెత్తి కూడా చూసిన పాపానపోవడం లేదు. పంట నష్టంపై అధికారులను నివేదిక కోరినట్టు కూడా ఎక్కడా వార్తలు కూడా లేవు. రైతుల సమస్యలతో ప్రభుత్వానికి సంబంధమే లేదన్నట్టు వారి సమస్యలు అసలు సమస్యలే కావన్నట్టు ప్రభుత్వం వ్యవహరిస్తోంది.పొన్నూరులో 72 వేల ఎకరాల్లో పంట నష్టం:పొన్నూరు నియోజకవర్గంలో గుంటూరు ఛానల్ 17 కి.మీ మేర ప్రవహిస్తుంది. గుంటూరు ఛానల్‌కు గత ఏడాది గండ్లు పడ్డాయి. దాంతో ఇప్పుడు వరదనీటికి గండ్లు తెగి వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రని రైతులు కోరినప్పుడు నల్లపాడు నుంచి గ్రావెల్ తెచ్చి వేస్తున్నామని చెప్పాడు. కానీ పంట కాలువల్లోని నల్ల మట్టిని తెచ్చి ఆ గండ్లు పూడ్చేయించాడు. తూటికాడు తీయమంటే గడ్డి మందు స్ప్రే చేసి వదిలేశారు. దీనికి సాగునీటి సంఘాలు రూ.24 లక్షల బిల్లులు పెట్టుకున్నాయి. ఎండినట్టే ఎండి మళ్లీ వర్షాలతో గడ్డి పెరిగిపోయిండి. వర్షాలకు ఈ తూటికాడు తూములకు అడ్డం పడి నంబూరు దగ్గర కాలువలకు మూడు గండ్లు పడ్డాయి. ఒక్క కాకాణి వద్దనే 11 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్టు అధికారులే చెబుతున్నారు. చేబ్రోలు మండలంలో 15 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం ఉంటే అందులో 5 వేల ఎకరాలు నీట మునిగాయి. పొన్నూరు మండలంలో 28 వేల ఎకరాల్లో 15 వేల ఎకరాలు మునిగిపోయాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి.(అంటూ ప్రెస్‌మీట్‌లో ఆ ఫోటోలు చూపారు)సమస్యపై తహసీల్దార్ కార్యాల యంలో ఫిర్యాదు చేయడానికి వెళితే చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకునే ఆలోచన వారిలో కనిపించలేదు. గత ఏడాది గుంటూరు ఛానల్, కృష్ణా వెస్ట్ ఛానల్, హైలెవల్ ఛానల్, అప్పాపురం ఛానల్ పరిధిలో మొత్తం 237 గండ్లు పడి 74వేల ఎకరాల మాగాణి, 30 వేల ఎకరాల ఉద్యానవన పంటలు కొట్టుకుపోయాయి. ఈ ఏడాది ఇప్పటికే 72వేల ఎకరాల్లో పంట వరద ముంపునకు గురైనట్టు ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రైతులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వరద ముంపు ప్రాంతాల్లో ఎక్కడా ఎన్యుమరేషన్ కి ఆదేశించలేదు. పొన్నూరును ముంచెత్తిన అమరావతి వరద:నంబూరు గ్రామంలో గతంలో ఉత్సవాల కోసం వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, 18 వేల ఎకరాల్లో పంట నీట మునిగి రైతులు అల్లాడిపోతుంటే కనీసం పరామర్శించలేదు. నిజానికి ఈ పరిస్థితులు రావడానికి ప్రధాన కారణం అమరావతి ముంపును తగ్గించడం కోసం ప్రభుత్వం కొండవీటి వాగుకు పంపులు పెట్టి గుంటూరు ఛానల్, కృష్ణా ఛానల్, అప్పాపురం ఛానల్‌లోకి మళ్లిస్తోందని రైతులు చెబుతున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.రూ.3 వేల కోట్ల దోపిడీకి ధూళిపాళ్ల స్కెచ్:గుంటూరు – బాపట్ల ప్రధాన రహదారిని నేషనల్ హైవేగా మార్చి ఫోర్ వేగా అభివృద్ధి మార్చాలని చూస్తున్నారు. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో కట్టిన చేబ్రోలు–కొమ్మమూరు బ్రిడ్జిని ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ధూళిపాళ్ల నరేంద్ర పునర్నిర్మాణం చేయాలని అనుకోలేదు. నాడు జగన్‌గారు సీఎం అయ్యాక రూ.45 కోట్లకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌ను నియమించి బ్రిడ్జి పనులు మొదలుపెడితే కూటమి ప్రభుత్వం వచ్చాక 14 నెలలుగా ఈ పనులు పక్కన పడేశారు. కాంట్రాక్టర్‌ను రూ.5 కోట్లు కమీషన్లు కట్టాలని డిమాండ్ చేయడంతో పనులు వదిలేసి వెళ్లిపోయాడు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, వరదలతో రోడ్డు సగం కొట్టుకుపోయింది. ఈ బ్రిడ్జి కనుక కూలిపోతే రెండు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. గత నెలన్నర కాలంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో జాడ లేకుండా పోయాడు. నంబూరు రైతులు తమ గోస వినిపించాలని ఎమ్మెల్యేకు ఫోన్ చేస్తే అవి పంటలు పండే పొలాలు కాదని, లేఅవుట్లుగా మార్చుకోవాలని ఉచిత సలహాలిస్తున్నాడని వారు వాపోతున్నారు. రాజధానికి దగ్గరగా ఉన్న 30 వేల ఎకరాలను లేఅవుట్లుగా మార్చితే ఎకరాకు రూ.10 లక్షల వంతున వసూలు చేసి రూ.3 వేల కోట్లు సొమ్ము చేసుకోవచ్చనేది ఎమ్మెల్యే కుట్ర చేస్తున్నారని అంబటి మురళీకృష్ణ ఆరోపించారు.

## కొనసాగుతున్న అల్పపీడనం రాబోయే 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

అలాగే రాబోయే మూడు రోజులు రాయలసీమలో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. దీంతో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. చెట్లు, పాతభవనాలు, హోర్డిం గుల కింద ఉండవద్దని సూచించారు. లోతట్టుప్రాంత ప్రజ లు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. నదులు, కాలువలు, వాగులు దాటడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇప్పటికే వర్ష ప్రభావిత జిల్లాలను అప్రమత్తం చేశామని విపత్తుల సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.మరోవైపు ఒడిశా–ఉత్తరాంధ్ర ప్రాంతాల వద్ద అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధా వల్లీ తెలిపారు. అలాగే విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందన్నారు. ఈ ప్రభావం తో రేపు ఉత్తర కోస్తా దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అదేవిధంగా గంటకు దాదాపు 40 నుంచి 50 కిలో మీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. దీంతో ఉత్తరాంధ్రలో దాదాపు అన్ని పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలను అధికారులు జారీ వేశారు. నేడు (శనివారం) పార్వతీపురం, విశాఖ మన్యం జిల్లాల్లో అరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. రేపు (ఆదివారం) విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలో సైతం ఆరెంజ్ అలెర్ట్ జారీ ఉంటుందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధా వల్లీ తెలిపారు.

ఆ జిల్లాల్లో భారీ వర్షాలు : ప్రస్తుతం రుతుపవన ద్రోణి ప్రధానంగా ఛత్తీస్‌గఢ్‌పై ఉందని సుధా వల్లీ వెల్లడించారు. అలాగే విశాఖ మీదుగా ఉత్తరాన బంగాళాఖాతం వరకూ దీని ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో నేడు (శనివారం) పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అనకాపల్లి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.ఆదివారం విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ జిల్లాలో ఒకట్రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని సుధావల్లీ అన్నారు. అంతేగాక శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంతో గాలి ప్రభావం దాదాపు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తుందని వివరించారు. దీంతో ఉత్తర కోస్తా తీరంలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలను జారీ చేసినట్లు సుధా వల్లీ స్పష్టం చేశారు. గాలి వేగం ఉండడం వలన మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. అలాగే కళింగపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడలలో ప్రమాద హెచ్చరికలను జారీ చేసినట్లు ఆమె గుర్తు చేశారు.పలు ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం : గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలను సుధా వల్లీ వివరించారు. కుకునూరులో 7 సెంటీ మీటర్లు, కురుప్పాంలో 6 సెంటీమీటర్లు, చోడవరంలో 5 సెంటీమీటర్లు, పోలవరంలో 5 సెంటీమీటర్లు, మెరకముడి డ్యాం 5 సెంటీమీటర్లు, బలిజపేట, కళింగపట్నం 4 సెంటీమీటర్లు, వీరగట్టం, బొండేపల్లి, వేలేరుపాడు, పార్వతీపురం, కూనవరం, గజపతినగరం ఈ ప్రాంతాలన్నింటిలో 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.

## నేడు 'ఓటు అధికార్ యాత్ర'ను చేపట్టనున్న రాహుల్

మొదటిపేజీ తరువాయి

ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. 'రేపు బీహార్‌లో ఓటు అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొననున్నారు. ఆర్జెడితోపాటు ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారు' అని ఆయన అన్నారు.

# ప్రజాభూమి

## వైఎస్సార్ కడప,శ్రీ అన్నమయ్య 3

ఆదివారం ,ఆగష్టు 17, 2025


# 108 అత్యవసర సేవల్లో ఉత్తమంగా సేవలందించిన ఈఎంటీకి ఘనసత్కారం

## కడపలో నిర్వహించిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా సత్కారం

ప్రజాభూమి ఒంటిమిట్ట:

మండల కేంద్రమైన ఒంటిమిట్టలో 108 అత్యవసర వైద్య సేవలందిస్తున్న ఈఎంటీ (EMT)గా విధులు నిర్వహిస్తున్న శ్రీ జి. నాగబాబు కు 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సత్కారం లభించింది. అత్యవసర సందర్భాల్లో ప్రజలకు వేగవంతంగా మరియు బాధ్యతతో సేవలందించినందుకు గుర్తింపుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు డీఎంహెచ్వో కార్యాల యంలో నిర్వహించిన వేడుకల్లో డీఎంహెచ్వో శ్రీ నాగరాజు గారు జి. నాగబాబుకు ప్రశంసాపత్రం మరియు మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి అత్యవసర కాలక్షణంలో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను రక్షించిన నాగబాబు సేవలు ప్రశంసనీయం. అట్టడుగున ఉన్న ప్రజల వద్దకు ఆరోగ్య సేవలు చేరాలంటే ఇలాంటి బాధ్యతాయుతమైన సిబ్బంది అవసరం" అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ షరీఫ్ మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, "నాగబాబు తన కర్తవ్యంపై అపారమైన నిబద్ధతతో పనిచేస్తూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు విశ్వసనీయమైన సేవలందించారు. ఆయనకు ఈ అవార్డు రావడం హర్షించదగిన విషయం" అన్నారు అలాగే, 108 సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఇదే నిబద్ధతతో పనిచేస్తే, అత్యవసర వైద్య సేవలు మరింత ప్రజలకు చేరువవుతాయని పేర్కొన్నారు ఇలాంటి సేవా దృక్పథం ఇతరులకూ ప్రేరణగా నిలుస్తుందని, ప్రభుత్వ యంత్రాంగం తరఫున నిబద్ధతతో పనిచేస్తున్న సిబ్బందికి ఎప్పటికప్పుడు గుర్తింపును అందించడం మిక్కిలి అవసరమని వారు తెలిపారు.





## దివ్యాంగులకు బ్లాంకెట్స్, స్కూల్ బ్యాగ్స్ వితరణ

❖ ఉత్తమ ఉపాధ్యాయుడు ఇరికిరెడ్డి గంగిరెడ్డి చిరస్మరణీయుడు ❖ విశ్రాంత అధ్యాపకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల(సింహాద్రిపురం)

సింహాద్రిపురం మండలం చవ్వారిపల్లె మారుమూల గ్రామం నుండి వచ్చి,60వ దశకంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, అప్పట్లోనే బిఈడి పూర్తిచేసి, ఉపాధ్యాయుడిగా సింహాద్రిపురం, మురారిచింతల, కోమన్నూతల, పాయసంపల్లె, చిలమకూరు, వేల్పుల తదితర ప్రాంతాల స్కూళ్లలో హెడ్మాస్టర్ గా, మారుమూల గ్రామాలలో ఆర్ఎంపి డాక్టర్ గా ఉచిత వైద్యసేవలు అందించి, అందరి హృదయాల లో చిరస్మరణీయమైన స్థానం పొందిన గంగిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, డాక్టర్ ఇరికిరెడ్డి అభిలాష్ రెడ్డి తదితరులు ప్రతియేటా దివ్యాంగులకు సహాయ సేవా కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీ యమని,వారికి ఆ భగవంతుడుఆయురారోగ్యా లు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్న ట్టు విశ్రాంత డిగ్రీకళాశాల అధ్యాపకుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని ముద్దనూరురోడ్డు సమీపంలో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివంగత ఇరికిరెడ్డి గంగిరెడ్డి 12వ వర్ధంతిని పురస్కరించుకొ ని, వారి కుమారుడు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చంద్రశేఖర్ రెడ్డి గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, ఘననివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రఘు నాథరెడ్డి సమకూర్చిన బ్లాంకెట్స్, స్కూలు బ్యాగుల ను మాధ్యమిక భవిత కేంద్రంలో చదువుకుంటున్న మానసిక వికలాంగులైన విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాచల ఆంజనేయ స్వామికి ఆకు పూజ

భక్తులతో సందడి నెలకొన్న కదిరి ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయం

ప్రజాభూమి, పులివెందుల



వేముల మండలం కణంకింద కొట్టాల గ్రామసమీపం లోని కదిరి ఘాట్ నందు వెలసిన రత్నాచల ఆంజ నేయస్వామి ఆలయం లో నాలుగవ శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి అర్చ కులు మురళీధర్ ఆధ్వ ర్యంలో పంచామృత అభిషేకం, ఆకు పూజ కార్యక్రమం, సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తుల ఆధ్వర్యంలో నాలుగవ శనివారం రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదవ శనివారం కూడా వివిధ భజన కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అన్నదాన కార్యక్రమాలను అందజేశారు.

ఈ కార్యక్ర మంలో వేముల మండలంలోని కణంకింద కొట్టాల పలు గ్రామాల నుంచి అనంతపురం జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## గండి అంజన్న ను దర్శించుకున్న బీటెక్ రవి

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో 4వ శ్రావణ మాస శనివారం సందర్భంగా పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి దంపతులు శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారికి శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ ధర్మకర్త పెసల నరసింహుల ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అభిషేక అర్చనలతో పాటు లక్ష తులసి దళాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు



## గండి క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి, చక్రాయపేట

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గండిక్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. 4 వ శ్రావణ మాస శనివారం కావడంతో భక్తులు తెల్లవారుజామున నుంచే గండిక్షేత్రం కు చేరుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రం కు చేరుకుని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ శ్రావణమాస ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 10 లక్షల మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారు. గండిక్షేత్రం లో స్వయానా శ్రీ రామ చంద్రుడే ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తన బాణం తో మొలవడంతో, ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారు. ఆనాటి నుంచి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం లా ఆంజనేయ స్వామి విరాజిల్లుతున్నాడు. గండిక్షేత్రం కు చేరుకున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరు వెంకటస్వామి, సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో భక్తులకు ఆంజనేయ స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గండి క్షేత్రానికి వచ్చిన వేలాది మంది భక్తులకు దేవస్థానం తరపున నిత్యాన్నదాన పథకం ద్వారా అన్న ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.



## సాగునీటిని విడుదల చేయడం శుభసూచికం

బద్వేలు నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకు సాగునీరు అందించిరైతుల ముఖాల్లో వెలుగులు నింపు తామని తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడపజిల్లా బి.కోడూరు మండలంలోని దిగువ సగిలేరు ప్రాజెక్టు నుండి చెరువులకు నీటిని కూటమి నాయకులు, అధికారులతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు, ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి పవిత్రదినం లో సాగునీటిని విడు దల చేయడం శుభసూచికంగా ఉంద న్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు ఆదేశాల మేరకు అన్ని ప్రాజెక్టుల లో నీళ్లు నింపి అక్కడ నుండి ప్రతి చెరువుకు నీటిని అందించి పచ్చని పైర్లు కళకళలాడుతూ ఉండాలన్నా రు. అధికారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సాగునీటి ని అందించాలని కోరారు.

బద్వేలు నియోజకవర్గంలో హార్టికల్చర్ హబ్ గా మార్చుతామని చెప్పారు. సగిలేరు ప్రాజెక్టు ఎడమ కాలువ మరమ్మతులలో భారీగా అవినీతి చేసుకుందని, కేవలం మట్టి పనులు చేసి సిమెంట్ లైనింగ్ వర్కులు చేయకుండా ఉన్న డబ్బు వైస్సార్సీపి పాలకులు దోచుకున్నారన్నారు.భూకబ్జాలలో వైస్సార్సీపి నాయకు లు ఎవరిని చూసినా వంద ఎకరాలకు మించి అవతలే ఉందన్నారు.వీరి బాగోతాలు తొందరలో వెలుగు చూస్తాయన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న డిప్యూటీ తహశీల్దార్ కె.నాగరాజు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఎంఎల్ఎస్ గోదాంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న కె. నాగరాజు కు ఉత్తమ ఉద్యోగి అవార్డు కలెక్టర్ చేతుల మీదు గా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు ఉద్యోగంలో చేసిన సేవలను గుర్తించి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఫరూక్ నాగరాజుకు విశిష్ట సేవ పత్రాన్ని వారి చేతుల మీదుగా ఆగస్టు 15 రోజున అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఈ సేవా పథకాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బీటెక్ రవి దంపతులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్నశ్రీ కృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన సతీమణి లతారెడ్డి, రామ్ రెడ్డి లకు ఆలయ చైర్మన్ ధరణి రమణ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంత రం వారికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెన్నా నది వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి: సీఐ బాబు హెచ్చరిక

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో సిద్ధవటం వద్ద పెన్నా నది జలమట్టం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు శనివారం నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేపల వేటకు వెళ్లే జాలర్లు తక్షణం నదికి చేరకూడదని, లోకాజ్వే వద్ద ఎవ్వరైనా సంచరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు జలమట్టం తగ్గే వరకు ఇద్దరు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నదికి దగ్గరగా కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. ఈ పరిశీలనలో హెడ్ కానిస్టేబుల్ కొండయ్య, ఇతర స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## పసుపుల గుండంలో మునిగి యువకుడి మృతి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



అట్లూరు మండలంలో ఉన్న ప్రసిద్ధ లంకమ ల్లేశ్వర స్వామి కోన వద్ద శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఆలయం ప్రక్కన ఉన్న పసుపుల గుండంలో ఈత కొడుతూ ఓ యువకుడు మునిగి ప్రాణాలు కోల్పోయాడు. షేక్ అబిభుల్లా (32) అనే యువకుడు తన స్నేహితులతో కలిసి విహారయాత్ర నిమిత్తం అక్కడికి వెళ్లాడు. అయితే దురదృష్టవశాత్తూ ఈత కొడుతూ లోతైన నీటిలోకి జారిపడి మునిగిపోయాడు సమాచారం అందుకున్న వెంటనే బద్వేల్ నుండి అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శోధన చర్యలు ప్రారంభించారు. లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్ సహాయంతో నీటిలో కాలించారు సుమారు గంటపాటు శ్రమించి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు ఈ ఆపరేషన్లో ఫైర్ ఆఫీసర్ చంద్రుడు, అట్లూరు ఎస్సై రామకృష్ణ, సిబ్బందిగా సుధాకర్, చెన్నయ్య, మాబూరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, పాములేటి నాయక్, రాజశేఖర్ వంటి వారు పాల్గొన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు ప్రాంత ప్రజలకు నదులు, గుండాలలో ఈతలు కొట్టే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తగిన భద్రతా చర్యలు లేకుండా లోతైన నీటిలోకి వెళ్లకూడదని స్థానిక అధికారులు సూచించారు.

## అంజన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు

ప్రజాభూమి, వేంపల్లె





రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో 4వ శ్రావణ మాస శనివారం కావడంతో వేలాదిమంది భక్తులు కాలినడకన గండిక్షేత్రం కు తరలి వచ్చి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకుంటారు. జిల్లా నలుమూలల నుంచి కాలినడకన వెళ్లే భక్తులకు దారి పొడవునా దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేంపల్లి పట్టణానికి చెందిన శ్లోక స్కూల్ కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కుమ్మరాంపల్లి సమీపంలోని శ్రీ కృష్ణ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సర్వరాజు పేట వద్ద డాక్టర్ రంగయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చింతలమడుగు పల్లె గ్రామానికి చెందిన మల్లి, మహేష్, అనిల్ , విజయ్ ఆధ్వ ర్యంలో గండి రోడ్డు నందు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. పాలెం పల్లె సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ వద్ద అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కారపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన రాయచోటి బ్రదర్స్ తరపున గండిరోడ్డు నందు, తదితరులు పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### కన్నుల పండుగ శ్రీకృష్ణ కళ్యాణోత్సవం



ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని రింగ్రోడ్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుక లను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారిని ఆలయ అర్చకులు అభిషే కాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుడి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీకృష్ణుడిని పూజించి,



కళ్యాణో త్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు పోటీపడ్డారు. ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రాత్రి భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలకు కృష్ణుడు, గోపిలు, యశోద వంటి వేషధారణలతో కృష్ణాష్టమి సంబరాలను జరుపుకున్నారు.

# స్వతంత్ర సమరయోధులు గౌతు లచ్చన్న జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనియం

## కలెక్టర్ కె.వెట్రి సెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి జిల్లా కె. వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, వంటి ఎందరో నాయకులతో కలిసి సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్య్ర సంగ్రామ పోరాటంలో పాల్గొని, జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలు ఆయనకు సర్దార్ బిరుదునిచ్చారన్నారు. తన 21వ ఏట గాంధీజీ పిలుపుమేరకు స్వాతంత్య్ర ఉద్యమంలో చేరారని, మహాత్మాగాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమం, తదితర ఉద్యమాలలో గాంధీజీ తో కలిసి నడిచారన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి గౌతు లచ్చన్న అని కలెక్టర్ చెప్పారు .కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వర రావు, బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, కలెక్టరేట్ ఏ ఓ నాంచారయ్య, సూపరింటెండెంట్ చల్లన్న దొర , వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు టి. వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, వసతిగృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

స్థానిక అమీనా పేట ఏటిగట్టులోని యాదవ సంఘం భవన్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. యాదవ సంఘం సభ్యులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. శ్రీకృష్ణునికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అందరికి సౌభాగ్యం, ఆనందం, ఆరోగ్యం, విజయాలు కలగాలని కోరుకుంటూ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు తీసుకోని శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య తో కలిసి ప్రారంభించడం జరిగింది. చిన్నారులు, మహిళలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. కృష్ణాష్టమి అంటే తనకు ఎంతో ఇష్టమని, చిన్నప్పటి నుంచి తాను కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనేవాడినని, ఆ శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులతో అందరూ ఆనందంగా, క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని ఏలూరు ఎంపీ చెప్పారు .

## మూడు కోట్ల నాబార్డు నిధులతో రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి నుండి మ క్కిన వారిగూడెం వరకు సుమారు రూ.3 కోట్ల నాబార్డు నిధులతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ రహదారి అధ్వాన్న స్థితి లో ఉండి, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అయితే ఏ ప్రభుత్వం కూడా ఈ సమస్యపై దృష్టి పెట్టలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చేలా ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మం జూరు చేయడం తమ ప్రభుత్వ ప్రజాసేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఎంపీ, ఎమ్మె ల్యే లు గ్రామస్థులతో ముచ్చటిస్తూ, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి కా ర్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు తమ సుదీర్ఘకాలపు సమస్యకు పరి ష్కారం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రై కార్ చైర్మన్ బొర గం శ్రీనివాసులు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసు పులేటి రాము, టిడిపిమండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, కూటమినాయకులు పాల్గొన్నారు.

## సిఐటియూలో హ్యాట్రిక్ చిట్టి బొమ్మ కొండలరావు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సిఐటియు జీలుగుమిల్లి మండల నూతన కన్వీనర్ గా చిట్టి బొమ్మ కొండలరావు తిరిగి మూడోసారి ఏకగ్రీవంగా ఆ ఎన్నికయ్యారు అని సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి మడిమి దుర్గారావు ప్రకటించారు. నాడు ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకురాలు మడియం నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులకు తీవ్రమైన ఇబ్బందులు గురిచేస్తుంది సిఐటియు ఆరవ మండల మహాసభ శనివారం నాడు ఉత్సాహవంతంగా మండల కేంద్రంలో జరిగినది. ఈ మహాసభలో గత మూడు సంవత్సరములుగా చేసిన పోరాటాలు సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ నిర్మించటం జరిగినది. రానున్న కాలంలో కార్మికుల సమస్యలపై పోరాటాలు ఎలా చేయాలి? కార్మిక వ్యతిరేక విధానాలను ఎలా తిప్పి కొట్టాలి అనే దానిమీద ప్రధాన చర్చ జరిగినది. ఈ మహాసభలో 13 మంది నూతన కమిటీని ఎన్నుకొన్నారు. కన్వీనర్ గా మూడోసారి చిట్టి బొమ్మ కొండలరావుని వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా ఉర్ల నాగమణి, జక్కుల రాజశేఖర్, షేక్ మస్తాన్, యం మంగ, పి రమణ ఎన్నుకున్నారు. ఎనిమిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## "కోట" సహకార సంఘం చైర్మన్ గా గంట మాధవరావు

బహిష్కరించిన జనసేన

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట విశాల సహకార సంఘం త్రీ మెన్ కమిటీ చైర్మన్గా గంట మాధవరావు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సమక్షంలో ప్రమాణ స్వీకారం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

"బహిష్కరించిన జనసేన "

చింతలపూడి నియోజకవర్గంలో జనసేన పార్టీని అంటరానితనంగా చూస్తున్నారని, తనకు కేటాయించిన డైరెక్టర్ పదవిని వదులుకున్నట్లు తోటకూర వెంకటరావు ఇప్పటికే వెల్లడించారు. నేడు పదవిసేకారానికి ఆ పార్టీ నాయకులు బహిష్కరించారు.

పేరుకే కూటమిని అన్ని ఒంటెద్దు పోకడిగానే నెరవేస్తున్నారని తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో పార్టీ ప్రణాళికను బట్టి ముందుకు సాగుతామని చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మేక ఈశ్వరి స్పష్టం చేశారు. మునుముంది నియోజకవర్గంలో ఏం జరుగుతుందో వేచి చూడవలసిందే.

## రాయలచెరువులో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయలచెరువు వెలసివున్నశ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం<చారు. ఉదయం ప్రాతః కాలంలో శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారినీ సుప్రభాతంతో మేల్కొలిపి ఆలయ అర్చకులు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు, పెరుగు, నెయ్యి, పంచామృతం అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణతో స్వామి అమ్మవార్లను అలంకరించారు. ఆలయంలోని గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు ఆలయాన్ని మామిడి తోరణాలు పూలతో విశేష అలంకరణ చేశారు. అర్చకులు గ్రామ మహిళచే గోపూజ చేయించారు. ఆలయంలో ఉభయ దాతలు మేళ తాళాలతో ఊరేగింపుగా వచ్చి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేకంగా తులాభారం ఏర్పాటు చేశారు. కొందరు వారి పిల్లలను తులాభారం వేసి కానుకలను హుండీలో సమర్పించారు.శ్రీ కృష్ణాష్టమి





సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు బాలకృష్ణులుగా, గోపికలుగా, అలరించారు.

## ఇస్కాన్ కమల మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి, తిరుపతి





తిరుపతి ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. తుడా చైర్మన్,టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఇస్కాన్ కు విచ్చేసి కమల మందిరంలోని అష్ట సకుల సమేత శ్రీ కృష్ణ ల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రభువులు డాలర్స్ దివాకర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. హరే కృష్ణ నామం సర్వపాపహరణం అన్నారు. ప్రతి ఏడాది ఇస్కాన్ లో అత్యంత వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతున్నాయని తెలియజేశారు. నేడు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకోవడం తమ అదృష్టమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలియజేశారు



## శ్రీ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు







ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రం ప్రకారం శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నివారణ చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## పాడి పశువులలో ఎద క్రమబద్ధికరణ పథకం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చూలు కట్టని పశువుల పోషణ రైతులకు ఆర్థికంగా భారమైన వ్యవహారం పశువు ప్రతీ ఏడాదీ ఈనితేనే రైతులకు లాభదాయకం చూలునిలవని ఎదకు రాని పశువులను గుర్తించి అవి చూలు కట్టేలా చెయ్యడానికి వాటికి కొంత మేర దాణా ఖనిజలవణ మిశ్రమము, లవణ మాత్రలు, మరియు హార్మోను ఇంజక్షన్లూ తదితర మందులను 50 శాతము సబ్సిడీపైన రైతులకు అందిస్తున్నట్లు నారావారిపల్లి పశు వైద్య అధికారి డాక్టర్ కే .వంశీ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను చూలుపశువులుగా తయారుచేయడానికి ఉద్దేశించిన పథకమే ఈ ఎదక్రమబద్ధీకరణ కార్యక్రమము. ఈ పథకము రెండవ విడతలో 130 మంది పాడిరైతులకు చెందిన 220 పశువులకు 4.5 టన్నుల సమీకృత దాణా, డీవార్మింగ్ మాత్రలు, మినరల్ మిక్చర్, మినరల్ మాత్రలు, ఆంటీబయాటిక్ మాత్రలు హార్మోను ఇంజక్షన్లూ అందిచడం జరుగుతుంది ఈ పథకములో రైతు తన వాటా గా 400 రూపాయలు చెల్లిస్తే రైతుకు 1100 రూపాయల విలువైన వివిధ రకాల ఇన్ పుట్లు అందించడం జరుగుతుంది ఈ పథకము ద్వారా 4 విడతలలో సుమారు 1000 పశువులను చూలు కట్టించాలని సంకల్పం ఈ పథకము ద్వారా ఈనిన పశువుల ద్వారా అదనంగా రోజూ 4200 లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది తద్వారా సంవత్సరానికి 73 లక్షల అదనపు అదాయం రైతులకు చేకూరుతుంది అని ఆయన తెలిపారు.



## శ్రీ బాల దండాయుధపాణి స్వామి వారికి సారే సమర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ,తిరుపతి రూరల్

ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుప తి రూరల్ మండలం తనపల్లి పద్మగిరి కొండపై వెలసిన శ్రీ బాల దండాయుధపాణి స్వామి వారిని తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారు దర్శించుకున్నారు. స్వామివారికి పసుపు, కుంకుమ, పళ్ళు పట్టు వస్త్రాలతో స్వామికి సారె ను తీసుకోని కుటుంబ సమేతంగా ఆలయా నికి చేరుకున్న తుడా చైర్మెన్ కి ముందుగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లను చేశారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించాగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజే సారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.





అనంతరం ఆలయ ఆవరణలో తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. ఆడికృత్తిక పర్వదినాన స్వామివారిని దర్శించుకోవడం సంతో షంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తనపల్లి, కుంట్రపాకం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శివకాశిపురంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ప్రజాభూమి, వేలేరుపాడు

మండలంలోని శివకాశి పురం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ విధంగా గ్రామ ప్రధాన కుడలిలో ఏర్పాటుచేసిన మందిరములో, రాధాకృష్ణుల పటాలను ఏర్పాటు చేసి, ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా శ్రీకృష్ణునికి ఎంతో ప్రీతీ అయిన ఫలహారాలను నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం ఉట్ల పండగను జన కోలాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిన వారిలో కుమారపు సత్యనారాయణ, చంద్రు వెంకయ్య, చిమడబోయిన మురళి, నిమ్మల కాశయ్య, బొల్ల రంగారావు, గుండారపు వెంకటేశ్వరరావు తదితరులంతా ఉన్నారు



# ఉద్యమాల నిప్పుకణిక డా.సర్ధార్ గౌతు లచ్చన్న

**లచ్చన్న వ్యక్తిత్వం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం**
**రైతులకు, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు**
**సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం**
**సర్ధార్ లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది**
**లచ్చన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**

సమాజంలో అసమానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలురోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116 జయంతిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హజరై సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు ఒక అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే ఆయన జీవితానికి ఉద్యమాలే పునాది. సాదాసీదా కుటుంబంలో పుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం కఠినంగా నిలబడిన "సర్ధార్" అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని ఒక వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని అన్నారు.

**లచ్చన్న సేవలు యావత్ జాతికి స్ఫూర్తిదాయకం**

ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న , యావత్ జాతికి ఒక స్ఫూర్తి ప్రదాత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలంగా స్థిరపడతాయి. ఆయన ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభావంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు.

**రైతు హక్కుల కోసం నిరంతర పోరాటం**

రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయనే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతే బలపడాలని ఆయన ఎప్పుడూ నమ్మారు. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు ఎప్పటికీ అండగా నిలిచిన నాయకుడు. స్వాతంత్ర్యం వచ్చాక లచ్చన్న లక్ష్యం పేదల సంక్షేమం. రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు వీరందరికీ న్యాయం చేయడమే ఆయన జీవన ధ్యేయం. పదవుల కోసం ఆయన పోరాడలేదు, ప్రజల కోసం పోరాడారు. అసెంబ్లీలో, పార్లమెంటులో ఎన్ని సార్లు ఎన్నికైనప్పటికీ, ఆయన గళమెత్తింది ఎప్పుడూ బలహీన వర్గాల కోసం మాత్రమే. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన దృఢ సంకల్ప పోరాటానికి, ఆయనకు 'సర్ధార్' బిరుదు లభించింది. జెంటిల్మెన్ అగ్రిమెంట్ సమయంలో తెలంగాణ ప్రాంతానికి హామీలు ఇవ్వడంలో ఆయన చూపిన కట్టుబాటు ఆయన దూరదృష్టిని తెలియజేస్తుంది. పదవులు కోల్పోయే పరిస్థితి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఇది నిజమైన నాయకత్వానికి ఉదాహరణ. ఆయన జీవితం ఒక ప్రజాసేవా గాథ. తోటపల్లి జలాశయానికి ఆయన పేరు పెట్టడం చిన్న విషయం కాదు, ఆయన చేసిన కృషి ఎంత గొప్పదో రాష్ట్రం గుర్తించిన చిహ్నం.

**ఎన్జీ రంగా శిష్యుడుగా రాజకీయాల్లో కీలక పాత్రను పోషించారు**

ప్రజాస్వామ్యం అంటే ప్రజలే కేంద్రబిందువు అని ఆయన ఎప్పటికీ నమ్మారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా, ఆయన జీవితం అంతా ప్రజల కోసం అంకితం అయింది. సుదీర్ఘ కాలం శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల కష్టాలను తీర్చారని అన్నారు. 1978లోనే చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి ఛైర్మన్‌గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని తెలిపారు. ఆయన తరం నాయకులు ఎన్ని కష్టాలు పడినా ప్రజల కోసం వెనక్కి తగ్గలేదు. అందుకే ఆయన పేరు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రజల కోసం పదవులు కాకుండా, ప్రజల కోసం త్యాగం చేయడం ఎలా ఉండాలో గౌతు లచ్చన్న గారు చూపించారు. ఎన్జీ రంగా గారి కోసం పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసి అదే స్థానంలో ఎన్జీ రంగా ను గెలిపించుకొని గురుభక్తిని చాటుకున్నాడని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి, సేవాసంకల్పం, ప్రజానుకూల ఆలోచనలు మనందరికీ చిరస్మరణీయాలు. తన జీవితాంతం, ఆయన దేశానికి అంకితభావంతో సేవ చేశారని, యువతకు ప్రేరణగా నిలిచారని అటల్ బీహారి వాజ్‌పేయి కూడా పేర్కొన్నారని తెలిపారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు.

**బీసీల అభివృద్ధికి తెలుగుదేశం కట్టుబడి ఉంది**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, వారిని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉంది. తెలుగుదేశం స్థాపకుడు నందమూరి తారకరామారావు తొలిసారిగా బీసీలకు గౌరవప్రద స్థానాలు కల్పించి, వారికి రాజకీయ శక్తి ఇచ్చారు. ఆ మార్గాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు మరింత బలపరుస్తూ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు, వృత్తుల వారీగా అభివృద్ధి పథకాలు, విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి రంగంలోనూ బీసీలకు సమాన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం. బీసీల పురోగతి లేకుండా సమాజ పురోగతి అసాధ్యం. బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అని పార్టీ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం శాఖ మంత్రి ఎస్. సవిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గనులు %ఒ% భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ,పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికులకు మోపెడ్లు

**ఆదరణ 3.0 పథకం ద్వారా అందజేయబోతున్నాం**
**రంపచోడవరం హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రంలో నూతన తాటిచెట్ల ఉత్పత్తుల తయారీ**
**గీత కార్మికులకు ఉపాధి పెంచేలా నూతన ఉత్పత్తుల రూపకల్పన**
**సర్ధార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో చంద్రన్న పాలన : మంత్రి సవిత**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



త్వరలో ఆదరణ 3.0 పథకాన్ని శ్రీకారం చుడుతున్నామని, ఈ పథకం ద్వారా గీత కార్మికులకు మోపెడ్ ద్విచక్ర వాహనాలు అందజేయబోతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సర్ధార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. సర్ధార్ గౌతు లచ్చన్న 116వ జయంతిని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, పలువురు ఎమ్మెల్యేలతో మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సర్ధార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బడుగు వర్గాల ఆశాజ్యోతి సర్ధార్ గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. గౌతు లచ్చన్న స్ఫూర్తితో సీఎం చంద్రబాబు బీసీల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. గౌతు లచ్చన్న పోరాట యోధుడే కాదు గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారని, హరిజన రక్షణ యాత్రలు నిర్వహించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేసిన సర్ధార్ గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు. ఆదరణ 3.0 పథకం ద్వారా కుల వృత్తుదారులకు అత్యాధునిక పనిముట్లు ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గీత కార్మికులకు మోపెడ్ ద్విచక్ర వాహనాలతో పాటు తాటిచెట్లు ఎక్కడానికి అధునాతన పరికరాలు అందజేయనున్నామన్నారు. రంపచోడవరంలోరి హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రంలో నూతన తాటి ఉత్పత్తులు తయారుచేసి, గీత కార్మికులకు ఉపాధి, ఆర్థిక వృద్ధి మరింత పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే రంపచోడవరంలో పరిశోధనా కేంద్రానికి సందర్శించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, కేఈ ప్రభాకర్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల సత్యనారాయణ, ఎమ్మెల్యే, సర్ధార్ గౌతు లచ్చన్న మనుమరాలు గౌతు శిరీష, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి సహా పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, అధిక సంఖ్యలో గీత కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# డా. సర్ధార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకు అవిరళ కృషిచేసిన గొప్ప వ్యక్తుల్లో డా. సర్ధార్ గౌతు లచ్చన్న ఒకరని.. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్ధార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతో పాటు వివిధ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్ధార్ గౌతు లచ్చన్న పాటుపడ్డారని.. ఆయన పాటించిన విలువలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందడుగు వేయాలని సూచించారు. మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# ఫొటోగ్రఫీ పోటీల్లో ఆలోచనలు రేకెత్తించిన ఛాయాచిత్రాలు

**– ప్రతి చిత్రం ఒక కళాత్మక సందేశం**
**– విజేతలకు అభినందనలు**
**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు పంపిన ఛాయాచిత్రాలు ప్రతిఒక్కరిలో ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని.. ప్రతి ఛాయాచిత్రం కళాత్మక సందేశాన్ని అందిస్తున్నాయని.. పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లలో నైపుణ్యాన్ని మరింత పెంచడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు పర్యాటక, సాంస్కృతిక రంగాలతో పాటు ఉత్తమ ప్రెస్ ఫొటోలతో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీల్లో మొత్తం 186 ఫొటో ఎంట్రీలు రాగా వీటిని ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతల బృందం ఎంట్రీలను పరిశీలించి విజేతలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటి విభాగమైన పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర, యోగాంధ్ర అంశంలో జీఎన్ రావు (ది హిందూ), సీహెచ్‌వీ మస్తాన్ (ది హాన్స్ ఇండియా), కేవీఎస్ గిరి (ది హిందూ) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా.. సి.మల్లికార్జున్ (ఈనాడు), పి.రాజేష్ (ఆంధ్రజ్యోతి), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్), సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), పి.ప్రసాద్ (ఎస్‌డీఎంఎస్‌డీ), ఎస్ఎస్ విజయబాబు (టైమ్స్ ఆఫ్ ఇండియా) ప్రోత్సాహక బహుమతులు సాధించారని వివరించారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లకు చెందిన ఫొటోల్లో ఎ.రాజేంద్రప్రసాద్ (ఐ అండ్ పీఆర్), జీఎన్ రావు (ది హిందూ), ఆర్‌వీ అప్పారావు (ఫ్రీలాన్సర్)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా.. కేవీఎస్ గిరి (ది హిందూ), ఎ.రామచంద్రరావు (ప్రజాశక్తి), బి.మరిదయ్య (ఈనాడు), వైవీవీ సత్యనారాయణ (ఈనాడు), సంపత్ కుమార్ (ఈనాడు), ఎంపీఎస్‌కే దుర్గాప్రసాద్ (ఈనాడు)లు ప్రోత్సాహక బహుమతులు సాధించారన్నారు. మూడో విభాగంలో బెస్ట్ న్యూస్ పిక్చర్‌లో సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), జి.మహేశ్ (టైమ్స్ ఆఫ్ ఇండియా), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జీవీ నారాయణ (ఆంధ్రజ్యోతి), ఎన్.కిశోర్ (సాక్షి), బి.మరిదయ్య (ఈనాడు), కె.చక్రపాణి (సాక్షి), డి.లక్ష్మణ్ (ఆంధ్రజ్యోతి), బి.సతీష్‌కుమార్ (ఆంధ్రజ్యోతి)లు ప్రోత్సాహక బహుమతులు సాధించినట్లు కలెక్టర్ లక్ష్మీశ ప్రకటించారు. విజేతలకు ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమంలో నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ఫొటోగ్రఫీ పోటీల్లో పారదర్శకంగా విజేతలను ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతలు కె.రవి, సీహెచ్ విజయభాస్కర్, జి.అనిత, టి.శ్రీనివాస్‌రెడ్డి, డి.సీతారాం, కె.రవికుమార్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరిరూ విజేతలేనని.. రాబోయే రోజుల్లో ప్రెస్ ఫొటోగ్రాఫర్లతో పాటు స్టూడియో ఫొటోగ్రాఫర్లు, స్థానిక ఔత్సాహిక ప్రజలకు కూడా పోటీలు నిర్వహించి.. జిల్లాలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక ప్రదేశాలకు మరింత ప్రాచుర్యం కల్పించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఏవీఎస్ వీవీ ప్రసాద్, సీనియర్ ఫొటోజర్నలిస్టు సీహెచ్ విజయభాస్కర్, వివిధ ప్రింట్ మీడియా ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



46 వ డివిజన్ దీన్ దయాళ్ నగర్, అంబేద్కర్ నగర్, రాజీవ్ శర్మ నగర్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , మాజీ కార్పొరేటర్ గుర్రం కొండ అన్నారు. డివిజన్ పర్యటనలో భాగంగా శనివారం కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లతో కలిసి సిండికేట్ బ్యాంక్ కాలనీ, రాజీవ్ శర్మ నగర్, దీన్ దయాళ్ నగర్, అంబేద్కర్ నగర్, లో తిరిగి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ముందుగా లంబాడి పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వర్షాకాలం స్లాబు లీకేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని. పై కప్పు నుంచి ఆరోగ్య కేంద్రం లోనికి వర్షపు నీరు దిగుతుందని డాక్టర్ సుధా తెలిపారు. లీకేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. తదుపరి అంబేద్కర్ నగర్ లోని ఔట్ ఫాల్ డ్రైన్ ను పరిశీలించారు. డ్రైన్ లో పూడికలు తీసి , తమ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేయాలని, డ్రైన్ల ను అనుకోని ఉన్న ఆక్రమణలను తొలగించాలని స్థానిక ప్రజలు తమ సమస్యలను వివరించారు. నిరంతరం ఇంజనీరింగ్ సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సిల్ట్ ను తొలగించాలని పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూడాలని డీ ఈ కరుణాకర్, ఎ ఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆనంద్ కు ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కోరారు. ఈ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు గుర్రం కొండ, పోతినిడి లోకేష్, దేవిన హరిప్రసాద్, పైలా సురేష్ అవ్వారు బుల్లబ్బాయి, దీటి ప్రభుదాస్ , పోతిన భేసు కంటేశ్వరుడు , చుక్కా నరేష్, పట్నాయక్, ఉమా కాంత్, మాధవన్, జోజి కుమార్, పిళ్ళ పవన్, ఆకారపు విజయ కుమారి, , పచ్చిపులుసు శివప్రసాద్ , పల్లెపోగు ప్రసాద్,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్,కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఉచిత ప్రసాద పథకానికి విరాళం

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



యన్. టి . ఆర్ జిల్లా, గొల్లపూడికి చెందిన గణేష్ ట్రాన్స్పోర్ట్స్ యజమాని వి.వి. రామ ప్రసాద్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు జ్యోతిర్మయి, మొదటి కుమారుడు తిరుమలేష్, కోడలు మానస్వినీ, రెండవ కుమారుడు సాయి తేజేష్ లు శ్రీ అమ్మవారి ఉచిత ప్రసాద పథకానికి లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు (రూ. 1,01,116/-) విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వారికి అందించగా, దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించి, వేద పండితుల ఆశీర్వచనం అనంతరం అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు.

# దుర్గగుడిలో భక్తులకు మెరుగైన వైద్యసేవల ఏర్పాటు

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



శ్రీ దుర్గా మల్లేశ్వరుల దర్శనం కోసం ఇంద్రకీలాద్రి కి విచ్చేసే భక్తులకు ఏదైనా ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే స్పందించి వైద్య సేవలు అందేలా దేవస్థానం వైద్య కేంద్రానికి జవ సత్వాలు కల్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ పేర్కొన్నారు. శనివారం ఉదయం దేవస్థానం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. వైద్యులు పూర్తి స్థాయిలో లేకపోవడం, రోగుల వివరాల నమోదు లో లోపాలు,అవసరమైన మందులు లోటు గమనించి, అర్హత గలిగిన నర్సింగ్ సిబ్బంది కేటాయించినా ఇంకా ఆరోగ్య కేంద్రం పరిస్థితి లో మార్పురాకపోవడం పై ఈవో అసహనం వ్యక్తం చేశారు. ఇరుకు గదిలో ఆరోగ్యకేంద్రం నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తగినంత గాలి వెలుతురు వచ్చేలా విశాలంగా మార్పు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బంది ని ఆదేశించారు. ఈ తనిఖీ లో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సి హెచ్ రంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. రాంబాబు పాల్గొన్నారు.



**విజయవాడ ఇంద్రకీలాద్రి పై : భక్తులకు ఉచితంగా ప్రసాదం అందించే 'అమ్మవారి ఫ్రీ ప్రసాదం' పథకానికి, 'శ్రీ దుర్గా భవాని ధర్మ ప్రచార పరిషత్', రిజిస్ట్రేషన్ నెం. 172/2014, తరపున రూ. 1,00,116/- విరాళం. ఈ విరాళాన్ని ధారపు వెంకట రామ ప్రసాద్,ఆయన సతీమణి ఇందుమతి, వారి తల్లిదండ్రులు ధారపు కేశవ రావు, లక్ష్మీ కాంతమ్మ, అలాగే మామగారు చింతల వెంకటేశ్వర రావు ,నాగమణి దంపతులు పేరున సమర్పించినారు. అమ్మవారి ఆలయంలో భక్తులకు ఉచిత ప్రసాదం స్కీమునకు అందించినారు.**

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 6

ఆదివారం,17,ఆగస్ట్ 2025


## వరుపులమ్మ..... జరా.... పట్టించుకోవమ్మా...

**రోడ్డు పునర్నిర్మాణం కొరకు రంగంలోకి దిగిన యువత....**
**రోడ్డు పునర్నిర్మాణం వెంటనే చేయాలంటూ బైఠాయింపు ధర్నా.**
**రెండు కిలోమీటర్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం**
**రెండున్నర గంటల వరకు బైఠాయించిన యువత**
**చంటి పిల్లలు బాలు కోసం ఏడుపులు పోడ బొబ్బలు**
**అల్లాడిపోయిన షుగర్ పేషెంట్లు....**
**ఉక్కపోతతో ప్రయాణికులు...**
**ఏలేశ్వరం ఎస్సై బ్రతిమాలిన బయట ధర్నాను విరమించని యువత**
**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుంచి జె.అన్నవరం వరకు ఉన్న 11 కి.మి ఆర్ అండ్ బి రహదారి పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ జే అన్నవరం గొంటువానిపాలెం కిమ్మూరు తూర్పు లక్ష్మీపురం రమణయ్యపేట తదితర గ్రామాలకు చెందిన యువత ధర్నా బైఠాయింపు కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా వల్ల సుమారు రెండున్నర కిలోమీటర్లు అటు ఏజెన్సీ ప్రాంతానికి ఏలేశ్వరం ప్రాంతానికి భారీగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎమ్మెల్యే ఆర్ అండ్ బి అధికారులు వచ్చే వరకు ధర్నా విరమింప చేయమని వారు డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత



ఎనిమిది సంవత్సరాలుగా రమణయ్యపేట నుండి జడ్డంగి అన్నవరం వరకు ఉన్న 11 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి క్వారీ మరియు క్రషర్లు నుండి 40 నుంచి 60 టన్నుల అధిక లోడుతో వచ్చే వాహనాల వల్ల రోడ్డు పూర్తిగా శిధిలమై పోయిందని ఆరోపించారు. ఈ రోడ్డంతా గుంతలమై పోయి , పెద్ద పెద్ద గోతులతో వాహనాలు వెళ్లడానికి ఎటువంటి అవకాశం లేకుండా, మన్యం నుండి ఏలేశ్వరం వచ్చే వాహనదారులు ఎందుకొచ్చిన కర్మ రా బాబు అనుకుంటూ, అడ్డతీగల నుండి గోకవరం మీదుగా ప్రయాణిస్తున్నారనీ, తప్పనిసరి పరిస్థితుల్లో ఇటువైపు వస్తున్న వాహనాలు, ఈ గోతుల్లో దిగబడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని, అంతేకాకుండా మన్యం నుండి ఏలేశ్వరం లేదా ఏలేశ్వరం మీదుగా కాకినాడ, రాజమండ్రి



హాస్పిటల్స్ కు వెళ్లే వారు ఈ రోడ్డుకు భయపడి చుట్టూ తిరిగి వెళు తున్నారని, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మరియు ఆర్ అండ్ బి అధికారులు ఈ విషయంపై వెంటనే చర్చించి రోడ్డును పునర్నిర్మాణం చేయాలని, లేకపోతే ఈ ధర్నా , ఉద్యమ రూపం దాలుస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. 2024 ఎన్నికలకు ముందు ఇదే ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ రహదారి నిర్మాణం చేయకపోతే రోడ్డుకి అడ్డంగా గోడ నిర్మిస్తామని అప్పట్లో హెచ్చరించారు అన్నారు. ఈ సార్వతి క ఎన్నికలలో ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఘనవిజయం సాధించి సంవత్సరం న్నర గడుస్తున్న ఆమె ఈ రోడ్డును పట్టించుకోకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఆర్ అండ్ బి రహదారి విషయమే పదిసార్లు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన నీటి మీద రాతలుగా తమ ఫిర్యాదులు స్వీకరించలేదని పట్టించుకోలేదని యువత విమర్శించారు. గర్భిణీ స్త్రీలు ఈ రహదారిలో ప్రయాణించాలంటే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉండవలసిన దుస్థితి వచ్చిందని వారన్నారు. విషయం తెలుసుకున్న ఏలేశ్వరం ఎస్ఐ రామలింగేశ్వరరావు ప్రాంతానికి వెళ్లి బైఠాయింపు ధర్నా చేస్తున్న యువతను బుజ్జగించే ప్రయత్నం చేశారు.అయినా పట్టు వదలని విక్రమార్కుల్లా తమకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే తో పాటు ఆర్ అండ్ బి శాఖ అధికారులు వచ్చి సమాధానం చెప్పాలని లేనిపక్షంలో ఉద్యమంగా చేపట్టి తాము ఈ నిరావధిక ధర్నా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ రహదారిలో ప్రయాణించేవారు కైలాసానికి వెళ్తున్నట్టే గానే భావించాలని రాత్రి సమయంలో వర్షానికి గోత్రం నీళ్లతో నిండిపోవడంతో ఈ ఎనిమిది సంవత్సరాల నుండి ఎంతోమంది వాహనచోదకులు ప్రమాదాలు గురి ప్రాణాలు కోల్పోయారని వారన్నారు. ప్రతినిత్యం విద్యార్థులు ప్రయాణికులు వాహన చోధకులు ఈ రహదారిలో ఎక్కడో ఎక్కడ ప్రమాదాలు ఎదుర్కొంటూనే ఉన్నారని యువత పేర్కొన్నారు.ఈ ధర్నా బయటాయింపు ప్రాంతంలో కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోవడంతో బస్సుల్లో ఉన్న ఆటోలో ఉన్న ప్రయాణికులు ఊక్క పోతతో అల్లాడి పోగా షుగర్ పేషెంట్లకి కూడా ప్రాణ సంకటమైంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ఈ రహదారి దుస్థితిని వెంటనే పరిష్కరించకపోతే ఈ ధర్నా బయటయింపులు మహా ఉద్యమంగా మారే పరిస్థితి ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## చిత్రాంగి ప్యాలెస్ పేరు తొలగించాలి...

**ఆంధ్ర కేసరి యువజన సమితి కన్వీనర్ మాదిరాజు శ్రీనివాస్ డిమాండ్**
**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



కట్టు కథల చిత్రాంగి అంటూ చరిత్ర పరిశోధకుడు ఆరుద్ర తెగేసి చెప్పినా, కూడా చిత్రాంగి కథ జన బహుళ్యం కావడం విచారకరమని తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో దీన్ని ఖండించాలని ఆంధ్ర కేసరి యువజన సమితి కన్వీనర్ మాదిరాజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాజరాజ నరేంద్రుడు రాజమహేంద్రవరం రాజ్యానికి పట్టాభిశక్తుడై నేటికీ 1006 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్కర ఘాట్లో శనివారం నాడు పూలమాలవేసి ఘనంగా సమితి కార్యక్రమం నిర్వహించింది. రాజరాజ నరేంద్రుని కథకు సంబంధించిన జనబాహులిలోకి వెళ్లిన చిత్రాంగి కథను కట్టుకథగా తెలుగు వారంతా ప్రచారం చేయవలసిన అవసరం ఉందని, ఈ సందర్భంగా రాజమండ్రిలోని చిత్రాంగి ప్యాలెస్ ను పేరు తొలగించి రైల్వే శాఖ నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు . సమితి పూర్వాధ్యక్షులు దేశిరెడ్డి బలరామనాయుడు మాట్లాడుతూ చిత్రాంగి ప్యాలెస్ పేరును తొలగించడానికి అవసరమైతే పోరాటం చేస్తామని తెలిపారు. రాజరాజ నరేంద్రుడు నన్నయ భారతం తెలుగులో రాయడానికి ప్రధాన కారకుడు అని ఈ సందర్భంగా వెల్లడించారు. గొప్ప రాజు పేరును బదనాం చేసేందుకు చిత్రాంగి కథ దోహదం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు రఘుపాత్రుని సాయిబాబా, దూర్వాసుల సత్యనారాయణ, గుడిపూడి సునీల్ గౌతం సమాజ సేవకులు పి.వి.యస్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్న పోరాట పటిమ మార్గదర్శకం

**లచ్చన్న కుటుంబంతో మా కుటుంబానికి అనుబంధం**
**వైసిపి హయాంలో బీసీలను పట్టించుకోలేదు**
**గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించే ఆలోచన చేయలేదు**
**అధికారికంగా నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే**
**బిసి జాతి బిడ్డలుగా మనందరికీ ఇది గర్వకారణం**
**ఆదరణ పథకాన్ని కూడా అటకెక్కించిన వైసిపి ప్రభుత్వం**
**బీసీలకు అండగా ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం**
**నగరంలో దామాషా ప్రకారం బిసిలకు పదవులు ఇస్తున్నాం**
**గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**
**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు గౌతు లచ్చన్న పోరాట పటిమ మనకే కాదు, భవిష్యత్తు తరాలకు కూడా మార్గదర్శకం అని రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా కూటమి ఆధ్వర్యంలో అధికారికంగా స్థానిక వై జంక్షన్ లోని గౌతు లచ్చన్న విగ్రహం దగ్గర జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత “సర్దార్” అనే గౌరవ బిరుదు పొందిన ఏకైక తెలుగు నాయకుడు లచ్చన్న అని అన్నారు. గత ఐదేళ్లు వైసిపి పాలనలో బీసీలను పట్టించుకోలేదు సరికదా, ప్రజా నాయకుడ్కెన గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలన్న కనీస ఆలోచన కూడా వారికి రాలేదని ఆయన ఎద్దేవా చేసారు. కూటమి ప్రభుత్వం లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి, జీవో కూడా ఇచ్చిందని ఆయన అన్నారు.గౌతు లచ్చన్న కుటుంబానికి, మా కుటుంబ సభ్యులకు సన్నిహిత సంబంధం ఉందని ఆయన ప్రస్తావించారు. లచ్చన్నతో మా మామయ్య... కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు, కలిసి పని చేశారని, వారిద్దరికీ అత్యంత సన్నిహిత సంబంధం ఉందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇక లచ్చన్న కుమారుడు గౌతు శ్యామ్ సుందర్ శివాజీ తో మా నాన్న ఆదిరెడ్డి అప్పారావు ఎమ్మెల్సీగా ఉన్నపుడు కల్సి పనిచేశారని , ఇప్పుడు నేను, లచ్చన్న మనవరాలు గౌతు శిరీష శాసన సభలో ఉన్నామని ఎమ్మెల్యే వాసు గుర్తుచేశారు. మూడు తరాలుగా ఒకే కుటుంబంతో ఇలా అనుబంధం ఉండడం ఆనందంగా ఉందన్నారు. గీత కులాలకు ఆరాధ్యద్కెవం అయిన గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతోందని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు.ఇది బిసి జాతి బిడ్డలుగా మనందరికీ గర్వకారణమన్నారు. కూటమి ప్రభుత్వానికి ఆయన పట్ల, బీసీ కులాల పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. మహనీయులు అందరివారని అయన అన్నారు. మేయర్ గా తన తల్లి వీరరాఘవమ్మ ఉన్నపుడు ఇక్కడ విగ్రహ ఏర్పాటులో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, అప్పటి ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్ అందరినీ కలుపుకుని ఈ విగ్రహం పెట్టించడానికి సహకారం అందించారని, మహనీయుల పట్ల అందరూ ఐక్యంగా పని చేయాలన్నదానికి ఇది తార్కాణమని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇప్పుడు కూటమి తరపున ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నివాళి అంటే జయంతి వర్ధంతి చేయడం ఒక్కటే కాదని వారి ఆశయాలను కూడా ఆచరణలో పెట్టాలని అన్నారు. మద్యం దుకాణాలు, బార్ల ఏర్పాటుల్లో 10 శాతం రిజర్వేషన్లు గీతకులాలకు కల్పించడం జరిగిందని ఆయన గుర్తుచేసారు. ఇది బీసీలకు ఇచ్చిన గౌరవం అన్నారు. అంతటితో ఆగకుండా దామాషా ప్రకారం బిసిలకు పదవులు కూడా ఇవ్వాలని భావించి నగర టిడీపిప్రధాన కార్యదర్శిగా బుద్దిగ రాధ, టౌన్ బిసి సెల్ అధ్యక్షులుగా బుద్దిగ రవి, పీఎంకే సత్రం చైర్మన్ గ రెడ్డి మణి, శ్యామలాంబ అమ్మవారి ఆలయ చైర్మన్ గ కడియాల వీరభద్రరావు, అర్బన్ హెల్త్ సెంటర్ల చైర్మన్ గ రాయుడు గణేష్, చెల్లుబోయిన మూర్తిలను నియమించామని ఎమ్మెల్యే వాసు వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గ కుడుపూడి సత్తిబాబు నియమితుల య్యారని ఆయన గుర్తుచేసారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బీసీలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే వాసు చెప్పారు గతంలో బీసీల కోసం ఆదరణ పథకాన్ని అమలు చేసి బీసీలకు వారి వృత్తి పరమైన పని ముట్ల అందించడం జరిగిందని, అయితే ఆ తరువాత అధికారం చేపట్టిన జగన్ ఆ ఆదరణ పథకాన్ని అటకెక్కించారని ఎమ్మెల్యే వాసు విమర్శించారు. అలాగే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కూడా గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి గౌతుల చిన్న చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు వెలుగుల నాని జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి,ప్రత్తిపాడు**



యువ నాయకుడు వెలుగుల నాని చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కార్మిక నాయకుడు పత్రి రమణ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో పత్రి రమణకి సంబంధించిన కార్యాలయంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకి శాలువా కప్పి సన్మానం చేయడంతో పాటు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ త్రిమూర్తులైన అంబటి బుజ్జి,వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీనివాస్ పేద ప్రజలకు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవులై సాయి పడడంలో ఈ ముగ్గురు ముందుంటున్నారన్నారు.ఇటీవల జరిగిన ఏగులమ్మ జాతర కార్యక్రమం సక్సెస్ అయిందంటే వెలుగుల నానియే ప్రధాన కారణమన్నారు.ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంతో వచ్చిన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే ఆగస్టు 15 నాడే నాని జన్మించడం అదృష్టమన్నారు.ఎమ్మెల్యే సత్యప్రభ ఆశీస్సులతో నాని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.వెలుగుల నాని మాట్లాడుతూ నా ఆరాధ్య దైవాలు వరుపుల రాజా,ఎమ్మెల్యే సత్యప్రభ ఆశీస్సులతోనే నేను ఇంతటి వాడినయ్యానన్నారు.మామయ్య పత్రి రమణ నా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.అలాగే నా జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ప్రాణ స్నేహితులైన అంబటి బుజ్జి,గోపిశెట్టి శ్రీనివాస్ తదితరులు నా జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పేద ప్రజలకు చీరల పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గోగుల వెంకటేశ్వరరావు,కటారి దుర్గా మల్లేశ్వర సాగర్,పొలినాటి భగవాన్,అంబటి రాంబాబు,మదిన దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.ం

## అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయానికి నూతన బస్సు

**ఎమ్మెల్యే వరుపుల చేతుల మీదుగా ప్రారంభం**
**ప్రజాభూమి ప్రతినిధి అన్నవరం**



శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయానికి చెందిన నూతన బస్సును శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా గారు, ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించారు.. అరవిందో ఫార్మా ఫౌండేషన్ వారు ఈ బస్సును ఆలయానికి వితరణగా ఇచ్చారు.. కొండపైకి సత్యదేవుని దర్శనానికి విచ్చేసే భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ఈ బస్సును ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ గారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయానికి బస్సును అందించిన అరవిందో ఫార్మా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు అన్నారు. దైవదర్శనానికి విచ్చేసే భక్తులకు ఈ బస్సు అత్యంత సౌకర్య వంతంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కలెక్టరేట్ లో సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



జిల్లా స్థాయి స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త డా. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శనివారం ఉదయం బొమ్మూరు కలెక్టరేట్‌లోజిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, తదితరులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ “1909 ఆగస్టు 16న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో జన్మించిన డా. సర్దార్ గౌతు లచ్చన్న గారు చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక స్వాతంత్ర్య పోరాటాల్లో చురుకుగా పాల్గొని, బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠినమైన శిక్షలను అనుభవించా రన్నారు. ఆయన జీవితాంతం వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, రైతుల సంక్షేమం, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసినట్లు పేర్కొన్నారు. 1940లో పలాసలో నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ, 1948లో జరిగిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సదస్సు వంటి చారిత్రాత్మక సంఘటనల్లో ఆయన పాత్ర స్ఫూర్తిదాయకం అన్నారు. 1957లో హైకోర్టు జాబితాను కొట్టివేసినప్పుడు దాని పునరుద్ధరణ కోసం ఆయన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపారన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి, గాంధేయవాదిగా సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం ఎప్పటికీ నిలిచిపోతుందనీ, అటువంటి మహానుభావుని జయంతి మనందరికీ స్ఫూర్తి, గర్వకారణం” అని అన్నారు.జిల్లా బిసి సంక్షేమ అధికారి బి. శశాంక మాట్లాడుతూ “వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి లచ్చన్న గారు చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయం. ఆయన త్యాగాలు నేటి తరానికి ఆదర్శం” అన్నారు.జిల్లా డి.ఆర్వో టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ, “సర్దార్ గౌతు లచ్చన్న గారి జీవితం, కృషి మనందరికీ దిశానిర్దేశం. ఆయన చూపిన మార్గంలో నడుస్తే సమానత్వ సమాజం సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్వో టి సీతారామ మూర్తి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక , సహాయ బిసి సంక్షేమ అధికారులు ముత్యాల సుబ్బరాజు, టీవీ ప్రసాద్, వసతి గృహాల సంక్షేమ అధికారులు, కలెక్టరేట్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబుకి పలువురి అభినందనలు

**ప్రజాభూమి జగ్గంపేట**



స్థానిక జేవియర్ అపార్ట్మెంట్ వద్ద జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన జీను మణి బాబును సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, జగ్గంపేట మండలం ఎంఆర్పిఎస్ నాయకులు ఆకుమర్తి గణేష్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. దళిత నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభువు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. ఈ సందర్భంగా జీను మణిబాబు మాట్లాడుతూ మనందరి అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి మనందరం సహాయ సహకారాలు అందిస్తూ నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నాయకత్వంలో మన గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఎవరికైనా సంక్షేమ కార్యక్రమాలు అందకపోయినట్టయితే వారికి అందే విధంగా ప్రభుత్వం అధికారుల ద్వారా ప్రజలకు పనిచేసే పెదదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం టిడిపి నాయకులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మండల టిడిపి కోశాధికారి దుర్గపు ప్రకాష్ కు ఆర్యవైశ్యుల ఘన సన్మానం

**ప్రజాభూమి జగ్గంపేట**



జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా జగ్గంపేట గ్రామానికి చెందిన 24 గంటలు మందుల షాపు అధినేత దుర్గపు ప్రకాష్ ను జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియమించడంతో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల టిడిపి కోశాధికారిగా అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, మారిశెట్టి భద్రం, ఎస్ వి ఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు లతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే 2029 ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో టిడిపిని అధికారం తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోండా నూకబాబు, బోండా వీరసత్య, కంచర్ల శ్రీనివాసరావు, కొత్త శ్రీరామకృష్ణ, వి శ్రీరామ్మూర్తి, పి శంకర్, బొండాడ జగన్, మానేపల్లి రామానుజ, దుర్గపు ప్రకాష్, బోండా అయ్యప్ప, మాతంశెట్టి నారాయణ, కొత్త నాగ పండు, పొట్టి రాజేష్ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు, వాసవి క్లబ్, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రత్నగిరి సత్యదేవుని దర్శించుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

**ప్రజాభూమి ప్రతినిధి అన్నవరం**



శ్రీకృష్ణాష్టమి పర్వదినము సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్య నారాయణ స్వామి వారిని కూటమి శ్రేణులతో కలిసి దర్శించు కున్నారు. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ స్వామివారికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఏలూరులో ఉత్సాహంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



ప్రత్తిపాడు మండలం ఏలూరులో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యాక్రమాన్ని శ్రీకృష్ణ భక్తులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.దాడిశెట్టి గోపి భక్తిశ్రద్ధలతో,నియమనిష్టలతో ఉండి ఉట్టి కొట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దాడిశెట్టి రాణి చక్రధర్, దాడిశెట్టి అనంత బాబ్జి,కొట్టేటి అబ్బులు,సత్యారావు,సూర్యారావు చిన్నయ్య,శేషగిరి,శేషు,నాని, హరి,గోపి,చిన్నా,మహిళలు పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు.ఉదయం నుండి ఏకాహం నిర్వహించి శ్రీకృష్ణునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర

**ప్రజా భూమి ప్రతినిధి ,నకాపల్లి**



అనకాపల్లి పట్టణంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా బైపాస్ రోడ్లో ఉన్న హరే కృష్ణ సత్సంగ మందిరం లో మూడు రోజుల పాటు ఎంతో వైభవంగా నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని అనంతరం ప్రజలందరికీ కృష్ణాష్టమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుదాసు,మద్ది దొర,భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 7

ఆదివారం,17,ఆగస్ట్ 2025


# డాక్టర్ సర్దార్ లచ్చన్నను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ చేయాలి

**జయంతి మహోత్సవములో ముఖ్య అతిథి డిఆర్ఓ ఏ.మలోలా పిలుపు**

**"అనంత"లో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే దగ్గుబాటి**

**గౌడ కులస్థులకు మద్యం షాపులు, బార్లలో 10శాతం రిజర్వేషన్లు కల్పించామన్న ఎమ్మెల్యే**

**జిల్లా కేంద్రంలో బీసీ భవనం ఏర్పాటుకు 40 సెంట్లు భూమి అందుబాటులో ఉందని హామీ**

**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**

భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత "సర్దార్" బిరుదుతో గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్నని జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోలా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి మహోత్సవము ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కలెక్టర్, సచిన్ సహార్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు, బిసి సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డి ఆర్ ఓ మాట్లాడుతూ, సమాజం కోసం ప్రతినిత్యం శ్రమించిన డాక్టర్ సర్దార్ లచ్చన్న ను ఆదర్శంగా తీసుకొని నేటి నాయకులు సమాజ సేవ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము నుంచి రెండు రోజుల క్రితం ఉత్తర్వులు వచ్చాయని, అయినపటికీ బిసిలకు చెందిన నాయకులు పెద్దఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యము రాక ముందే సమాజం కోసం, ప్రజల కోసం పోరాడిన వ్యక్తి వెనుకబడిన తరగతులలో ఉన్నారంటే.. చాలా గొప్ప విషయమని, నేటి సమాజంలో ఇంత అభివృద్ధి చెందుతున్న అలాంటి నాయకున్ని ఆదర్శంగా తీసుకుని సమాజం కోసం పని చేయాలని అన్నారు. స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోనే మొదటిగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాల నిర్వహించుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బీసీల అన్ని రకాలుగా అభివృద్ధి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమని, ముఖ్యమంత్రి మద్యం పాలసీలో సంస్కరణలు తీసుకొచ్చి మద్యం దుకాణాలకు సంబంధించి గీత కార్మికులకు మద్యం షాపుల లో 10 శాతం రిజర్వేషన్ కల్పించి, లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బీసీలు తల ఎత్తుకునే విధంగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్య మంత్రి ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో బీసీల భవనం నిర్మాణం, గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు బీసీలకు ఉన్నటువంటి సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, వీటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ముఖ్యమంత్రి ఈ సమస్యల పై సానుకూలంగా స్పందించారని తెలిపారు. పట్టణంలో 40 సెంట్లు స్థలంలో బీసీ భవన్ నిర్మాణానికి అదేవిధంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని బీసీ నాయకులకు సూచించారు. వచ్చే సంవత్సరం నాటికి జిల్లా కేంద్రంలో బీసీ భవనం నిర్మాణం పూర్తి చేసి, బిసి భవనంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి ఉత్సవాల నిర్వహించుకోవడంతో పాటుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని బిసి నాయకులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రజల కోసం అంకితభావంతో అనేక పోరాటాలు చేసి గొప్ప నాయకుడు, సమాజంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్ సర్దార్ గౌతమ్ లచ్చన్న పని చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా "బారువ" అనే సముద్రపు ఒడ్డున ఉండి మేజరు పంచాయతీగా ఎదిగిన గ్రామంలో చిట్టియ్య, రాజమ్మ దంపతులకు గౌతు లచ్చన్న 1909 సంవత్సరం ఆగస్టు 16న జన్మించారని, 2006 ఏప్రిల్ 19న మరణించడం జరిగిందని తెలిపారు. గౌతు లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్ అని తెలిపారు. 1935లో కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా వ్యవహరించారని, రాష్ట్రంలో ఎన్నో రైతు ఉద్యమాలు నడిపారని, 1940 సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయిన గౌతు లచ్చన్న మూడేళ్లు జైలు జీవితం గడిపారని వివరించారు. సర్దార్ గౌతు లచ్చన్న 98 సంవత్సరాలు వృత్తి రాజకీయ నాయకుడుగా ఉన్నారన్నారు. రాష్ట్ర స్థాయిలో గీత కార్మికులకు లైసెన్సుల ఇవ్వడం జరుగుతుందని, అక్కడ వెళ్లి తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, ఇకమీదట గీత కార్మికులకు సంబంధించిన దుకాణాలకు సంబంధించి లైసెన్సులు జిల్లా కలెక్టర్ నుండి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, జిల్లా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అనంతపురము పట్టణంలో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీ గౌడ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగస్తుల స్టేట్ ప్రెసిడెంట్ జి.నాగభూషణం, టీడీపీ రాష్ట్ర ఈడిగ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఏ. ఈశ్వరయ్య, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కె. కొండన్న, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్సీ. పరమేశ్వర్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. నాగభూషణం, ఈడిగ భవన అధ్యక్షుడు నాగేశ్వరావు, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర గౌడ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ వసతి గృహాల చదువుతున్న బాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ, సహాయ బిసి సంక్షేమ అధికారిణి సుభాషిణి, అధికారులు సిబ్బంది బిసి కులాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అనంతలో "ఇస్కాన్" వద్ద భక్తుల కోలాహలం

**పటిష్ట బందోబస్తు.. డ్రోన్లతో నిఘా**



**ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం జిల్లాలోని అన్ని దేవాలయాలు వద్ద బందోబస్తు**

**ప్రజాభూమి, అనంతపురము**

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని అనంతపురంలోని పలు దేవాలయాల్లో అన్నయ్య భక్తులు పూజలు చేశారు. ముఖ్యంగా జాతీయ రహదారి హైదరాబాదు మార్గంలోని ప్రముఖ ఇస్కాన్ ఆలయంలో భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌకర్యం, ఇబ్బంది కల్గకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రముఖ దేవాలయాల వద్ద పోలీసులుబందోబస్తు నిర్వహించారు. తోపులాటలు లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయించి దర్శనాలు సాఫీగా జరిగేలా ఆయా దేవాలయాల అధికారులు, కమిటీల సభ్యులతో కలసి పోలీసులు విధులు నిర్వర్తించారు. అనంతపురం ఇస్కాన్ దేవాలయంతో పాటు జిల్లాలోని ముఖ్య దేవాలయాల పరిసరాలలో ట్రాఫిక్ జామ్ కాకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, చోరీలు, ఈవ్ టీజింగ్ లకు ఆస్కారం లేకుండా ఆయా పోలీసులు జాగ్రత్తలు చేపట్టారు.

## ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా అవార్డు అందుకున్న ఏవో దస్తగిరి

**ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి**



స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిత్తూరు నడిబొడ్డున పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పోలీసు అధికారిగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దస్తగిరి ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, కలెక్టర్ సుమిత్ కుమార్, 8 బెటాలియన్ ఏపీఎస్పీ ఎం నవీన్ కుమార్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ నందు డి ఐ జి ఆఫీస్ సూపర్డెంట్ గా 38 సంవత్సరాలు పనిచేస్తూ పదోన్నతిపై చిత్తూరు వెళ్లారు. ఆగస్టు ఒకటో తారీకున అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా డి దస్తగిరి పదోన్నతి పొందారు. దస్తగిరి ఎనలేని కృషి చేసినందుకు, ఆయన సేవ లను గుర్తించి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు సహచర సిబ్బంది ఉత్తమ ప్రతిభఅవార్డు అందుకున్న దస్తగిరికి ప్రజా భూమి అనంతపురం ప్రతినిధి డి రాజా వన్నూర్, అనంతపురం రేంజ్ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అమీర్ భాష, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు బంధుమిత్రులు భాష, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

## పుస్తకావిష్కరణకు సహకరిస్తా



**-ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హైదరాబాద్ లో భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకం ఆవిష్కరణకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ హిందూపురం నందమూరి బాలక్రిష్ణ స్వగృహంలోని కార్యాలయంలో కలిశారు. కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ (భారత దేశ నిర్మాణం లో ముస్లిం దేశభక్తులు పాత్ర) గ్రంథాన్ని హిందూపురం శాసన సభ్యులు, సినీనటుడు నందమూరి బాలక్రిష్ణ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ దేశ వ్యాప్తంగా జాతీయ స్థాయిలో తెలుగు భాషా చైతన్యం తో పాటు ముస్లిం సమాజం ముస్లిం దేశభక్తులు భారత దేశ నిర్మాణం లో నిర్వహించిన గణనీయ పాత్రను145కోట్ల భారతీయులకు చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడికి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం లో అసువులు భాసిన ముస్లిం దేశ భక్తులు దేశ నిర్మాణంలో ముస్లింల సాంస్కృతిక, చారిత్రాత్మక పాత్ర, జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత, దేశ అభివృద్ధి, అఖండ భారతాన్ని నిర్మాణం చేయాలనే సంకల్పం తో ముస్లిం ల పాత్ర పై రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్ గ్రంథాన్ని నందమూరి బాలక్రిష్ణ పరిశీలన చేసి ఈ గ్రంథాన్ని హైదరాబాద్ లో ప్రత్యేక కార్యక్రమంలో పుస్తకావిష్కరణ కు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## మినిస్టీరియల్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం నియోజకవర్గ పంచాయితీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా హెచ్.రియాజ్, ఉపాధ్యక్షులుగా గోవిందరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎమ్.ఎస్. అమృత రావు, సంయుక్త కార్యదర్శిగా కుళ్లాయప్ప, కోశాధికారిగా విద్యావతి, జిల్లా కౌన్సిలర్లు గా ఎం. బాబు, వై.వి.నాగఫణిలు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీరాజ్ పరిధిలో పనిచేస్తున్న మినిస్టీరియల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబూ..మరీ ఇంత దిగజారుడా?



**స్వాతంత్ర్య వేడుకల ప్రసంగంతో యువతకు ఏం సందేశమిస్తున్నావ్**

**సరసమైన ధరకు నాణ్యమైన మద్యమిచ్చాం.. తాగమంటున్నావా?**

**కూటమి తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలకు మంగళం**

**రెండో ఏడాదిలో ఆంక్షలు, కోతలతో అరకొర పథకాలు**

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**

**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజారి మాట్లాడారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. "సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం ఇస్తున్నామనడం సిగ్గుచేటు.. సీఎం స్థాయిలో ఉండి ఇలా మాట్లాడతారా? యువతకు మీరిచ్చే సందేశం ఇదేనా?" అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందిన చంద్రబాబు ప్రతి విషయంలోనూ ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తోందన్నారు. తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు ఆంక్షలు పెట్టడం దారుణమన్నారు. కనీసం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఫ్రీ బస్సు పథకం అమలు చేసినట్టుగా కూడా ఇక్కడ చేయడం లేదన్నారు. అంతర్ రాష్ట్ర సర్వీసులు, ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, లగ్జరీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. చివరకు తిరుమలకు వెళ్లేందుకు కూడా మహిళలకు అవకాశం లేకుండాపోయిందన్నారు. ఇదంతా ఎవరిని మోసం చేయడానికని ప్రశ్నించారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఈ పథకం ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు.

**పోలీసుల ఉదాసీనత వల్లే శ్రావణి ఆత్మహత్య**

చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు ప్రజాప్రతినిధుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని ధ్వజమెత్తారు. "ఇటీవల అనంతపురంలో విద్యార్థిని తన్మయి హత్య జరిగింది. ఆ రోజు పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈరోజు తన్మయి బతికుండేది. ఈ ఘటనపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగితే సీఐను సస్పెండ్ చేశారు. ఈ రోజు పోలీసుల ఉదాసీనత కారణంగా కళ్యాణదుర్గంలో వివాహిత శ్రావణి ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆడియో రికార్డులు వింటుంటే మనసుకు ఆవేదన కలుగుతోంది. శ్రావణి దీనస్థితిలో మాట్లాడింది. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో డీఎస్పీ, సీఐ వంటి ఉన్నతాధికారులు ఉంటారు. తన కుటుంబంలోని పరిణామాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని శ్రావణి ఆడియో ద్వారా స్పష్టమవుతోంది. పైగా తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా న్యాయం చేయలేదని ఆమె చెప్పింది. మరీ ఇంత దారుణమా? పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడితే అక్కడున్న అధికారులు విచారణ చేస్తారని చెబుతున్నారు. నిజంగా అక్కడ పోలీసుల వల్ల ఆమెకు న్యాయం జరిగి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేదా? శ్రావణి మృతిపై సమగ్ర విచారణ చేయాలి. ఉదాసీనంగా వ్యవహరించిన పోలీసులు ఎవరు? తెలుగుదేశం నాయకులు ఎవరో బహిర్గతం చేయాలి. వారిపై చర్యలు తీసుకోవాలి" అని అనంత డిమాండ్ చేశారు. ఇక.. జిల్లా కేంద్రం నుంచి అన్ని నియోజకవర్గాల్లోనూ కబ్జాల పర్వం విమర్శించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. "ఎక్కడ చూసినా బహిరంగంగా మద్యపానం జరుగుతోంది. హోటళ్లు, సోడా బంకుల్లోనూ మద్యం సేవిస్తున్నారు. మద్యం షాపులన్నీ ఎమ్మెల్యేల చేతుల్లో ఉండడంతో పోలీసులు పట్టించుకోవడం లేదు. పోలీసులకు శాంతిభద్రతలు పట్టించుకునే తీరిక లేదు. సాక్షాత్తూ ఎస్పీ మాట వినే పరిస్థితిలో కూడా కింది స్థాయి పోలీసులు లేరు. ఎవరైనా.. ఎక్కడైనా ఫ్లెక్సీలు కట్టాలంటే అధికార పార్టీ నేతలు అభ్యంతరం చెబితే చాలు సీఐ స్థాయి అధికారులే వెళు _న్నారు. ఇందుకింత దిగజారి ప్రవర్తిస్తున్నారు?" అని అనంత ప్రశ్నించారు

## వినియోగదారులకు అందించిన సేవలకు విశిష్ట ప్రతిభా పురస్కారం

**ప్రజాభూమి, అనంతపురము**



సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వినియోగదారులకు సేవలందించినందుకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ కు విశిష్ట ప్రతిభ పురస్కారం దక్కింది. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శుక్రవారం జరిగిన 79 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబిత పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తాను విశిష్ట సేవా పురస్కారాన్ని మంత్రి సబితా చేతుల మీదుగా అందుకున్నానని సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు పురస్కారం అందించిన మంత్రికి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం వినియోగదారుల సంఘాలను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు వినియోగదారుల వ్యవహారాల కమిషనర్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వినియోగదారుల సంఘాలను గుర్తించి వారికి ప్రతిభా పురస్కార్ అవార్డులను ప్రధానం చేయాలని ఒక ప్రత్యేకమైన జీవో జారీ చేశారన్నారు. ఎందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనివల్ల వినియోగదారుల సంఘాలకు, వినియోగదారులకు, వినియోగదారుల వ్యవహారాల అధికారులకు నడుమ సత్సంబంధాలు ఏర్పడేందుకు అవకాశం ఉంటుందన్నారు. రామన్న రోజుల్లో వినియోగదారుల సంఘాలు, మరింత ఉధృతంగా పనిచేస్తూ వినియోగదారులకు సరైన సేవలు అందించేందుకు కృషి చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులను, సంఘాలను గుర్తించి ప్రతిభా పురస్కార అవార్డులను అందజేసినందుకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య తరఫున రాష్ట్ర సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కు, కమిషనర్ సివిల్ సప్లై, రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లకు, డిఎస్ఓలకు, అలాగే మండలాల తాసిల్దారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన చిరు ఉద్యోగికి ఘన సన్మానం!

**ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి**



సాధారణంగా ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో మంచి హోదాలో పనిచేస్తున్న అధికారులకు అవార్డులు రావడం.... వారి నుంచి లబ్ధి పొందిన వారు సన్మానం చేయడం సర్వసాధారణం. అయితే ఓ చిరు ఉద్యోగికి తాము వివిధ పోటీ పరీక్షల్లో సాధన కోసం వెళ్లిన సందర్భంగా..సహకారం... ప్రోత్సహం అందించిన ఆయన కు వివిధ ఉద్యోగాలు పొందిన వారు ఘనంగా సన్మానం చేసిన అరుదైన సంతోషం కలిగించిన విషయం హిందూపురం లో చోటుచేసుకుంది. హిందూపురం రోడ్లు, భవనాల శాఖ లో గత 33 సంవత్సరాల నుండి గ్యాంగ్ మజ్దూర్ గా పనిచేస్తున్న రామాంజికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర అవార్డు వచ్చిన విషయం తెలిసిన వెంటనే...ఉద్యోగ పోటీ పరీక్ష ల్లో సాధన చేసి ఉద్యోగాలు పొందిన వారు హిందూపురం కు విచ్చేసి రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం లో ఆత్మీయతతో సన్మానించారు. దీంతో చిరుద్యోగి రామాంజి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నేను నా వంతుగా అప్పట్లో నిరుద్యోలకు ఓ పేదవార్గానికి చెందిన వాడిగా సహకారం అందివ్వ గా నాకు అవార్డు వచ్చిన విషయం తెలుసుకొని ఇలా సన్మానం చేయడం ఎప్పటికి మరచి పోనని పేర్కొన్నారు.

## కొలిక్కి వస్తున్న తూముకుంట ఎస్.బి.ఐ.దోపిడీ కేసు

**-సత్ఫలితాలు ఇస్తున్న పోలీసుల చర్యలు**

**-ప్రధాన నిందితుడు అరెస్ట్**

**-త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం**

**డీఎస్పీ వీకే మహేష్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



తీవ్ర సంచలనం రేకెత్తించిన హిందూపురం రూరల్ మండలం పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన చోరీ కేసు కొలిక్కి వస్తోంది. చోరీ జరిగిన వెంటనే పోలీసు ఉన్నతాధికారులు సంఘటనను తీవ్రంగా పరిగణించి ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. బ్యాంకులో లభ్యమైన ఆధారాల మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించడంలో పోలీసులు సఫలీకృతులయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వీకే మహేష్ వెల్లడించారు. అనంతపురం డీఐజి, పుట్టపర్తి జిల్లా ఎస్పీల పర్యవేక్షణలో తనతో పాటు సబ్ డివిజన్ లోని సీఐలు, ప్రత్యేక దర్యాప్తు బృందాలుగా గత 20 రోజులుగా కేసు విచారణలో భాగంగా పలు రాష్ట్రాలలో పర్యటించినట్టు తెలిపారు. పలువురు పాత నేరస్తులను విచారించి, నేరస్థలములో లభించిన సాంకేతిక ఆధారాలు బట్టి హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్ పన్వార్, అతని సహచరులు నేరం చేసినట్లు నిర్ధారణకు వచ్చామన్నారు. కేసులో ప్రధాన నిందితుడు అనిల్ కుమార్ పన్వార్ ను హర్యానా రాష్ట్రంలో అదుపులోకి తీసుకొని తీసుకుని న్యాయ పరంగా వెంటనే శనివారం కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. అయితే ఈ కేసులో ఇంకా విచారణ కొనసాగుతోందని, కేసులో చోరీ కాబడిన సొత్తు వివరాలు తెలియాల్సి ఉందన్నారు. న్యాయ సూత్రాలను ఖచ్చితంగా పాటించాల్సిన బాధ్యత మాపై ఉండడంతో ముద్దాయిని వెంటనే కోర్టులో హాజరు పరచాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అతి త్వరలోనే వెల్లడిస్తామని డిఎస్పీ వివరించారు.

## శ్రీకృష్ణుడి బోధనలు అనుసరణీయం : ఎమ్మెల్యే దగ్గుపాటి

**అరవింద్ నగర్ లో జరిగిన జన్మాష్టమి వేడుకల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**

**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**



భగవద్గీతలో కృష్ణుడు చూపిన మార్గమే.. జీవిత పరమార్థమని, శ్రీకృష్ణుడి బోధనలు విశ్వమంతటికీ అనుసరణీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అరవింద్ నగర్ లో కృష్ణ భక్తులు ఏర్పాటు చేసిన మండపాన్ని ఆయన సందర్శించారు. అక్కడ శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికత, భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలు చేస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడి అవతారం ఎంతో మహోన్నతమైనదని, అందులో నుంచి స్ఫూర్తి పొందే అంశాలు చాలా ఉన్నాయన్నారు. భక్తి, ప్రేమ, శాంతి, సత్యం, సహనం వంటి విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. భగవద్గీతలో కృష్ణుడు బోధించిన మార్గంలో ధర్మం, కర్మ, జ్ఞానం, భక్తి ఉన్నాయన్నారు. ఇవి జీవితాన్ని మెరుగుపరచడానికి, జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలకు పరిష్కారాలను సూచిస్తాయన్నారు. ఆయన బోధనలు కేవలం మతపరమైనవి మాత్రమే కాకుండా, నైతికత, సామాజిక, వ్యక్తిగత జీవితానికి కూడా మార్గదర్శకాలుగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లికార్జున, ఇందిరమ్మ, చంద్రకళ, చంద్రశేఖర్, జయప్రకాష్, జస్వంత్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## కాకినాడ,కోనసీమ 8

ఆదివారం,17,ఆగస్ట్ 2025


## వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తత గా ఉండాలి

### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి,అమలాపురం



ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వ హణ స్పందన సంస్థ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు శనివారం జిల్లాస్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని డ్రైన్లు కాలువల గట్లు పూడికలు తొలగించాలని సముద్రంలోనికి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల వివరాలు తెలుసుకోవాలని వెనుకకు రప్పించాలని, అదేవిధంగా రానున్న రెండు రోజులు మత్స్యకారులు ఎవరు సముద్రంపై వేటకు వెళ్ళ రాదని సూచించారు. కోనసీమ జిల్లాలోని ప్రజలు అత్యవసర పరిస్థితులు ఉంటే మాత్రమే బయటకు రావాలని అదేవిధంగా ఎటువంటి ప్రయాణాలు చేయరాదనీ ప్రజానీకానికి తెలియజే యాలన్నారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నందు 08856 293104 ఫోను సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందనీ అత్యవసర పరిస్థితులలో ఈ నెంబర్లో సంప్రదించి సహాయం కోరవచ్చునన్నారు డివిజన్ స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని పాఠశా లలో భవన స్థితిగతులను పరిశీలించి శిధిలావస్థలో ఉన్న ఎడల అవసరమైతే మరియొక పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థులను తరలించాలని ఆదేశించారు అందరూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని రెవిన్యూ పోలీస్ ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## విధ్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు పై తిరుగుబాటు చేయాలి

### ఎం ఎల్ సి సూర్యనారాయణ

ప్రజాభూమి,అమలాపురం



విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా నష్టపోయే స్మార్ట్ మీటర్ల బిగింపు పై ప్రజలు తిరుగుబాటు చేయాలని. వారికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్య నారాయణరావు పిలుపునిచ్చారు. అమలాపురం లోని శెట్టిబలిజ గ్రంథాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ వినియోగదారుడు అనుమతి లేకుండా మీటర్లు బిగించుకోకూడదని కంపెనీలు ప్రభుత్వానికి ఇచ్చిన నిబంధనలో ఉందని. కానీ అది పాటించకుండా విద్యుత్ శాఖ అధికారులు బలవంతంగా అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. తక్కువ వాడే విద్యుత్ వినియోగదారుడు కి ఇకపై వేలల్లో బిల్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు.స్మార్ట్ మీటర్ల బిగింపు పై ప్రజలు చేసే వ్యతిరేకతకు వైసీపీ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచి కొన్ని పార్టీలు పతనానికి గురి అయ్యాయని.. నేడు అదే పరిస్థితి కూటమి ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్సీ అన్నారు.. ఈ సమావేశంలో వైసిపి పార్టీ కోనసీమ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర. న్యాయవాది వైసిపి నాయకులు కుడుపూడి త్రినాధరావు. నాయకులు ముంగర ప్రసాద్ దండుమేను రూపేష్ కుడుపూడి వెంకటేష్. సామాజిక సేవాకర్త గాబ్రియల్. తదితరులు పాల్గొన్నారు..

## బడుగు బలహీన వర్గాల కోసం వాజ్పాయి ఎనలేని కృషి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది

ప్రజాభూమి, కాజులూరు



భారతరత్న,దేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసారని, భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన నాటి బిజెపి నేత వాజ్పేయి అని అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కాజులూరులో అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నేత బండారు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, జిల్లా పార్టీ సూచన మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక కొత్త పద్ధతులను తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసి దేశ ప్రజల గుండెల్లో గొప్ప నాయకునిగా కీర్తి గడించారన్నారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ ఆయన హయాంలో భారత కీర్తి పదాకాన్ని ఎగరవేసిన గొప్ప దార్శనికులు వాజ్పేయి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్,, మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గుండారం శ్రీను మండల యువ నాయకులు పుణ్యమంతుల నరేంద్ర,, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు డాక్టర్ కందుల ఆర్థిక సహాయం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా ఒక పెద్ద కొడుకుగా ముందుండి వారికి అండగా నిలబడుతూ తన పరిధి మేరకు సహాయం చేసే వ్యక్తి విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు.గత నాలుగు శతాబ్దాలుగా కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశాఖలో ఎన్నో సేవా కార్యక్రమాలను తన సొంత నిధులతో కొనసాగిస్తూ వస్తున్నారు.ప్రజా సేవే మాధవ సేవగా భావించి ముందుకు వెళ్తున్నారు.ఈ క్రమంలో ఉన్న అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతంలో మృతి చెందిన డి. లక్ష్మి కుటుంబానికి అండగా నిలిచారు.అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మానవత్వంతో స్పందించి తను ప్రతి సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.32 వ వార్డు మాత్రమే కాకుండా విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో కూడా ఎంతోమందికి సాయం చేస్తూ వారికి అండగా నిలిచినట్లు చెప్పారు. సేవకు సరిహద్దులు ఉండవని, సేవే దైవంగా భావించి ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి తన పరిధి మేరకు సహాయం చేస్తూ ఉంటానని పేర్కొన్నారు.భవిష్యత్తులో తన సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించనునట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కె. రమేష్, బాబులు, శీను, సిపిఐ బుజ్జి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆచూకీ కనిపెట్టిన పి.యం.పాలెం పోలీసులు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి

పి.యం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువకుడు తన తండ్రి మందలించాడని, కోపంతో ఇంటి నుంచి వెళ్ళిపోయినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు, పి.యం.పాలెం పోలీసులు యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సదరు యువకుడు ఆచూకీ కనిపెట్టి తన తండ్రికి క్షేమంగా అప్పగించడం జరిగింది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పి.యం.పాలెం పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## మార్వాడి కుటుంబానికి అండగా వాసుపల్లి వైద్య ఖర్చులకు రూ. 5000 సాయం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



దక్షిణ నియోజకవర్గంలో 38వ వార్డుకు చెందిన మార్వాడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చేయూత నందించారు మలి సుభద్ర వైద్య ఖర్చులకు రూ 5000 అందించారు దక్షిణ వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఇంటికి వెళ్లి పరామర్శించారు.గత కొద్దికాలంగా ఆమె కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించు కుంటున్నారు అసలే ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మార్వాడి పేద కుటుంబానికి వైద్య ఖర్చులకు సాయం చేయడంతో పాటు ప్రతి నెల ఆసుపత్రికి వెళ్లేందుకు రవాణా ఖర్చులు కూడా ఆర్థిక సహాయం అందిస్తానని వాసుపల్లి హామీ ఇచ్చారు రోగి భర్త జాలేందర్ బంగారు షాపులో హెల్పర్ గా చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు భార్య కు కిడ్నీ వ్యాధి మందుల ఖర్చులకు ఇబ్బంది పడు తున్న నేపథ్యంలో వాసుపల్లిని కలిసి వారి సమస్యను విన్నవించుకున్నారు వారి పేదరికం చూసి చలించిన పేదల పెన్నిధి ఆపద్బాం ధవుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆ మార్వాడి పేద కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, 38వవార్డ్ అధ్యక్షులు గురజాపు రవి,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేపల నూకరాజు,అర్జున్ ప్రసాద్, కోసూరి కిరణ్,అనేమోల్, అయ్యప్ప,అమర దేవి,రాము పెదగాడ బాబ్జి,కదిరి మహేష్ కదిరి పెద్ద,చేపల ప్రసాద్ చేపల రాజు,చిన్నికృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు...

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో శ్రీమతి గోలిమంగాదేవి మోడరన్ హైస్కూల్ నందు అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్ర ధారణలో తళుక్కున మెరిసారు.



బాలకృష్ణుడు, గోపికల వేషధారణలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హైలైట్ గా నిలిచాయి.ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. విరావు మాట్లాడుతూ శ్రీకృష్ణతత్వం మానవునికి ఆదర్శప్రాయమని, శ్రీకృష్ణుని బోధనలు పాటిస్తే మానవుని జీవితం పరిపూర్ణ మౌవుతుందని పేర్కొన్నారు. మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబంపజేసే పండుగలను నిర్వహించడంలో మోడరన్ విద్యాసంస్థలు నిత్యం ప్రథమ వరుసలో ఉంటాయన్నారు. అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ మన సనాతన సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు మక్కువ కలుగజేయవల సిన బాధ్యత ప్రస్తుత తరం విద్యావేత్తలపై ఉందని అభిప్రాయపడ్డారు. శ్రీకృష్ణతత్వంపై అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి రూపొందించిన అష్టప్రశ్నావళినిఇంటర్మీడియట్ అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్ ప్రశ్నల రూపంలో అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ట్రెజరర్ శ్రీమతి గోలి మంగాదేవి, అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, ఇంటర్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, హైస్కూల్ కో –ఆర్డినేటర్ వై రాజు,మోడరన్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ దేవస్థానంలో మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా గోడ పత్రముఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కోటగుమ్మం సెంటర్ లో ఉన్న జై గణేష్ దేవస్థానంలో ఈనెల 27 వ తేదీన వినాయక చవితి సందర్భంగా గణపతి నవరాత్రులు కరపత్రము మరియు గోడ పత్రమును పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఠాపురం శాసనసభ్యులు మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురంలో ప్రతి దేవస్థానంలోనూ ప్రతి కార్యక్రమం అంగరంగ వైభవంగా ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే గుర్తించి వాటిని పరిష్కరిస్తామని ప్రతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నున్న శ్రీరాములు,సతీష్,ఆలయ సిబ్బంది జనసేన నాయకులు,జనసైనికులు వీర మహిళలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్.

### గొల్లపాలెంలో ఉట్టి కొట్టి సందడి చేసిన మంత్రి

ప్రజాభూమి,కాజులూరు.



రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో శనివారం జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. మంత్రి సుభాష్ రాకతో ఆ గ్రామంలో సందడితోపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో మంత్రి సుభాష్ ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పిల్లలు, గ్రామ ప్రజలు, యువకులు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉట్టుకొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఎంతో ఇష్టమైన కృష్ణాష్టమి పండుగ ఘనంగా నిర్వహించడం ఆనందకరమన్నారు. అప్పట్లో శ్రీకృష్ణుని అల్లరి తట్టుకోలేక పాలు,పెరుగు ఉట్టిలో పెట్టి చేతికి అందకుండా పైన దాచుకునేవారని, అయినా సరే తన స్నేహితులతో వెళ్ళి పాలు, పెరుగు దొంగిలించి తినేవాడని, అందుకే ఉట్టి బాగా ప్రాశస్త్యం పొందింది అన్నారు. ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. పిల్లల ధరించిన శాస్త్రీయ దుస్తులు, శ్రీకృష్ణ,గోపికల వేషధారణలు కనుల విందుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఠాపురం శాసనసభ్యులు మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురంలో ప్రతి దేవస్థానంలోనూ ప్రతి కార్యక్రమం అంగరంగ వైభవంగా ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే గుర్తించి వాటిని పరిష్కరిస్తామని ప్రతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నున్న శ్రీరాములు,సతీష్,ఆలయ సిబ్బంది జనసేన నాయకులు,జనసైనికులు వీర మహిళలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## కొడవలి గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుక

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలోశ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణ ఆలయంలో విశేష పూజలతో ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి పిఠాపురం జనసేన పార్టీ బీసీ నాయకులు నక్కా బద్రి యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ పూజా కార్యక్రమాల అనంతరం భారీ ఎత్తున భక్తుల అందరికీ అన్న సంతర్పణ నిర్వహించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొడవలి జనసేన నాయకులు,జనసేన బీసీ నాయకులు,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి,టీడీపీ నాయకుడు కుక్క మురళి, గ్రామ పెద్దలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై జాతీయ జెండా ఎగురవేసిన యువకుడు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురంలో రిటైర్ హెడ్మాస్టర్ కే వి వి ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అనుపురపు మునీందర్ గౌడ్ తన కులవృత్తి అయిన తాటి చెట్టుపై శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నాడు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసిన ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘ సభ్యులు ఆయన దేశభక్తిని ప్రశంసించారు

## కలిసి సాగుదాం కాకినాడలో కలుద్దాం

ప్రజాభూమి,రామచంద్రపురం.



అన్ని రాజకీయ పార్టీలు ఉద్యోగ సంఘాలు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పోరాటం చేసి కాకినాడ జిల్లాలో కలుద్దామని పిలుపునిచ్చారు. శనివారం రామచంద్రపురం పట్టణంలోని చేలికాని రామారావుభవనం లో న్యాయవాది మాగాపు అమ్మిరాజు ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భౌగోళికంగా కాకినాడ పట్టణానికి దగ్గరలో ఉందని రామచంద్రపురం కాకినాడ జిల్లాలో కొనసాగితే ఇక్కడ ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని విద్య వైద్య తదితర సౌకర్యాలు కాకినాడ తో రామచంద్రపురం ప్రజలకు ముడిపడి ఉన్నాయని అన్నారు సహజ సరిహద్దులా ఆధారంగా గోదావరి ఆవల ఉన్న అమలాపురం కోనసీమ జిల్లాలో రామచంద్రపురం కొనసాగించడం భవ్యం కాదని గోదారి అవతల గోదావరి ఇవతల అనే సెంటిమెంట్ ఆధారంగా కూడా కాకినాడకు చేరువైన ఈ ప్రాంతాన్ని కాకినాడ జిల్లాలో కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిగిపాటి సూర్యనారాయణ రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రేశ్వంత రాయ్ కంచుమర్తి బాబురావు సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు పిడిఎస్యు నాయకుడు సిద్దు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లిడి హరినాధ రెడ్డి సత్యనారాయణ జి చిట్టిబాబు సిపిఐ నాయకులు పెద్దిరెడ్డి రాము ప్రజా సంఘాల నాయకులు వెంటపల్లి భీమశంకరం నాయుడు మాస్టర్ కడలి రాంపండు ఏ జి పి లకాని పద్మ కమల కుమారి మహిళ సిపిఐ నాయకురాలు శారదా దేవి అహమ్మద్ అర్ది కాన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట శ్రీనివాసరావు నారపరెడ్డి బలరాం గొల్లపల్లి కృష్ణ నల్ల బ్రదర్స్ అంబటి కృష్ణ ను న్న చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజ్ స్టూడెంట్స్ కి బహుమతి ప్రధానం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో త్రీ ఈ ఫౌండేషన్ హైదరాబాద్ వారు గండేపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో ఆర్ఆర్బిహెచ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు 2024-2025 సంవత్సరంలో జరిగిన పబ్లిక్ పరీక్షలలో ఇద్దరు విద్యార్థు లు సంస్కృత భాష యందు అత్యధిక మార్కుల సంపాదించిన.

100 మార్కులకు కి 99మార్క్ లు సాధించి డెలిమ ప్రథమ సంవత్సరం. గడ్డం స్వాతి. ద్వి తీ య సంవత్సరం, 100మార్కులు కి 97 మార్కులుప్రథమ సంవత్సరం వీరికి నగదు 5000 రూపాయలు బహుమతులను శ్రీ విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతులు డాక్టర్ డాక్టర్ ఉమర్ ఆలీషా మరియు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మరియు ఆర్ఆర్బి హెచ్ఎల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కేశవరం సంస్కృత అధ్యాపకులు పె మ్మరాజు సత్య రామచంద్రరావు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు కొండేపూడి శంకర్రావు టిడిపి కౌన్సిలర్ అల్లవరపు నగేష్ రాయుడు శ్రీనుబాబు కోళ్ల బంగారు బాబు నాలం స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేటి తరానికిసర్దార్ గౌతు లచ్చన్న ఆదర్శం కావాలి

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజాభూమి అమలాపురం



స్వాతంత్ర సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్మికుల పక్షపాతి, రైతు బాంధవుడు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న దేశానికి అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంసేటి సుభాష్ పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం అమలాపురంలో మంత్రి సుభాష్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న చిన్ననాటి నుండి దేశభక్తిని పెంపొందించుకుని, ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమం, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలోనూ చురుకుగా పాల్గొన్నారన్నారు. బ్రిటీష్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్య సాహసాలకు సర్దార్ అనే బిరుదు ఇచ్చారన్నారు. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి పలుమార్లు జైలు జీవితం అనుభవించారన్నారు. అలాగే హరిజనన్ సేవా సంఘం స్థాపించి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దేశం కోసం, స్వాతంత్రం సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు. నేటి యువత జాతీయ భావాలను పెంపొందించుకుని, దేశ సమైక్యతకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బి ఎస్ ఎన్ ఎ ల్ నెట్ వర్క్ విస్తరణకు 47 వేల కోట్లు ప్రకటించడం పట్ల హర్షం

ప్రజాభూమి అమలాపురం

ప్రభుత్వ రంగ టెలికం సంస్థ అయిన భారత సంచార నిగం లిమిటెడ్ ( బి ఎస్ ఎన్ ఎల్ ) నెట్ వర్క్ విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం 47 వేల కోట్లు ఆర్థిక సహాయం ప్రకటించడం పట్ల జిల్లా టెలికం సలహా సంఘం మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రుద్రరాజు గోపాలకృష్ణ రాజు హర్షం వ్యక్తం చేసారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సరిగా పనిచేయక పోవడం వలన ఖాతాదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ల్యాండ్ ఫోన్లు అంతరించిపోయిన సందర్భంలో సెల్ వన్ ను మరింత ప్రగతి పదంలో నడిపించడానికి చొరవ చూపాలని ఆయన అధికారులను కోరారు. గ్రామీణ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో పనిచేయడానికి మరిన్ని సెల్ టవర్లు ఏర్పాటు చేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని గోపాల కృష్ణ రాజు కోరారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## సిరి వరంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**సూపర్ సిక్స్ అమలుపై దీపిక విమర్శ**

**ప్రజాభూమి, లేపాక్షి**



మండల పరిధిలోని సిరివరం, మైదు గోళం పంచాయితీ గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపిక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు ఇంటింటా కరపత్రాలను పంచుతూ బాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం పాలనలోకి వచ్చి ఈ ఏడాది పూర్తయింది అన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేకపోతున్నారన్నారు. చంద్రబాబును నమ్మి ఓటు వేసిన ప్రజలను కూడా చంద్రబాబు మోసం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ఓటు వేసిన ప్రజలు నేడు పశ్చాత్తాప పడుతున్నట్లు దీపికా వెల్లడించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అనంతరం మైదుగోళం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రభాకర్ గౌడ్, అంజినప్ప, సైఫుల్ల, ఫక్రుద్దీన్, సీనప్ప, మూర్తి, రామమూర్తి, నాగరాజు, నరసింహమూర్తి, మద్దిలేటి, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోలాహలంగా కృష్ణాష్టమి వేడుకలు

**–ప్రత్యేక ఆకర్షణగా ఇస్కాన్ సంస్థ పూజలు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. పట్టణంలోని చిన్న మార్కెట్ కూడలి లో వెలసిన వేణుగోపాలస్వామి దేవాలయం తో పాటు వివిధ దేవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కృష్ణాష్టమి, శ్రావణ శనివారం రెండు ఒకేరోజు కావడంతో దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని నానెప్ప నగర్ లో వెలిసిన షిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం నుండి కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూలవిరాట్ ను వివిధ రకాల తినుబండారాలతో అలంకరించడంతోపాటు ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో నిర్వహించిన ఉట్టి కొట్టే ఉత్సవం సందడిగా జరిగింది. ప్రధానంగా సూగూరు ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రత్యేకంగా భారీ సెట్టింగ్ ఏర్పాటు చేసి రాధాకృష్ణ ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి జన్మ విశేషాలను ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు భక్తులకు వివరించారు. దీనికి తోడు పట్టణంలోని విద్యానగర్ లో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూలవిరాట్ కు శ్రీకృష్ణుని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ముద్ధిరెడ్డిపల్లి త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించి భక్తులకు శ్రీకృష్ణ జీవిత చరిత్రను వివరించారు. శ్రావణ శనివారం కావడంతో అన్ని దేవాలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## సిపిఐ కార్యకర్తలకు జన సేవాదళ్ శిక్షణ

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలకు జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రధానంగా ఈ నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలో జరుగుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ రెడ్ ఆర్మీ జన సేవాదళ్ కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ తెలిపారు. సిపిఐ రాష్ట్ర జనసేవదాల్ కన్వీనర్ మురళి హాజరై సిపిఐ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన కార్యకర్తలు ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు బాబు, చౌళూరు రవికుమార్, మారుతి రెడ్డి, చాంద్ బాషా, సమివుల్లా, చలపతి, జబీవుల్లా, అన్సార్, ఇమ్రాన్, సురేష్, ఏఐఎస్ఎఫ్ ఆదర్శ్, అశోక్, ఆఫ్నాన్, యశ్వంత్, కిరణ్, వంశీ,అజయ్, ఏఐవైఎఫ్ నాయకులు జిలాన్, జియా, లింగప్ప, నాగేంద్ర, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**కిలోమీటర్ల మేర సాగిన ట్రాక్టర్ల ర్యాలీ**

**భారీగా తరలివచ్చిన రైతులు...టిడిపి నేతల**

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



ఇది రైతు సంక్షేమం ప్రభుత్వమనీ రైతులు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అని ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ధర్మవరం పట్టణంలో ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ఎర్రగుంట తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి గాంధీ నగర్ సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. సుమారు వందలాది మంది రైతులు,టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ,ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్రంలో దాదాపు లక్షలాదిమందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు మొదటి విడత ద్వారా 7000 రైతు ఖాతాకు జమ చేశామని తెలిపారు. గతంలో జగన్ రెడ్డి 15000 ఇస్తామని చెప్పి.. కొంతమందికి ఇచ్చారన్నారు. కానీ నేడు పార్టీలకు అతీతంగా రైతుల విషయంలో ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకాన్ని 20,000వేలు పెంచి అందరికి ఇస్తున్నారని అన్నారు ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞతగా అండగా ఉండాలని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద నగదును జమ చేసి రైతుల మదిలో నిలిచిపోయాడని అన్నారు. సూపర్ సిక్స్ హామీల ను 90 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు,ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు,తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు,అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, జక్కంపూటి సత్యనారాయణ, ప్రభాకర్ నాయుడు,రమేష్ బాబు,తుమ్మల మనోహర్,చల్లా శ్రీనివాసులు,సురేంద్ర,గంటాపురం జగ్గు,తాడిమర్రి కన్వీనర్ కూచి రాము,హర్ష,గొట్లూరు శ్రీనివాసులు,విజయ్ సారధి,మేకల రామాంజనేయులు, ఏలుకుంట్ల రమణ,విజయ్ చౌదరి,జంగం నరసింహులు, ఆజాద్,రాఘవ రెడ్డి,అదేప్ప నాగూర్ హుస్సేన్,రాళ్లపల్లి షరీఫ్,తదితరులు పాల్గొన్నారు. పార్టీ నేతలకు కార్యకర్తలకు పరిటాల శ్రీరామ్ అభినందనలు...అన్నదాత సుఖీభవ పథకం కింద ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు చేపట్టిన సంఘీభావ ర్యాలీకి తరలివచ్చిన టిడిపి నేతలకు కార్యకర్తలకు అభిమానులకు ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అభినందనలు తెలిపారు.

## గోట్లూరు సర్పంచ్ పిట్టా నరసమ్మకు పురస్కారం

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**




ధర్మవరం మండల పరిధిలోని గుడ్లూరు గ్రామ సర్పంచి పిట్టా నరసమ్మ కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర శకావత్ అధికారుల నుంచి స్వచ్ఛ పురస్కారమును అందుకున్నారు. గ్రామంలో మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దినందుకు కేంద్ర ప్రభుత్వం నరసమ్మను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది. గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు 100 శాతము మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర వేడుకల కు ఆహ్వానంలో భాగంగా ఈ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్, సచివాలయ ఉద్యోగులు,గ్రామ ప్రజలు,స్వచ్ఛంద సేవా సంస్థలు, వివిధ ప్రభుత్వ అధికారులు సర్పంచ్ నరసమ్మకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జరిగిన శ్రీ కృష్ణాష్టమి మహెూత్సవ వేడుకలు

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**



ధర్మవరం పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ జయ కృష్ణ స్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి మహెూత్సవ వేడుకలు ఆలయ కమిటీ,పట్టణ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం గోపూజ,అర్చన, గ్రామోత్సవం,ఉట్టి కొట్టు కార్యక్రమం అంగరంగ వైభవంగా తల్లిదండ్రులు,వారి పిల్లలు,యాదవ వీధి ప్రజలు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. పిల్లలకు శ్రీకృష్ణుని,గోపికల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చిన్నారులు వేసుకున్న వేషధారణకు ముద్దులైనారు. తదుపరి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని స్వయంగా తిలకించి వారి సంతోషాన్ని ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాలు హిందూ సాంస్కృతిక సంప్రదాయాలకు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి బ్రహ్మరథోత్సవం

**–తరలివచ్చిన భక్తులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన వేణుగోపాలస్వామి బ్రహ్మ రథోత్సవం శనివారం వైభవంగా జరిగింది. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి మూలవిరాట్ విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలు, అర్చనలు, హెూమాలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో శ్రీకృష్ణతులాభారాన్ని చేపట్టారు. మధ్యాహ్నం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. అనంతరం భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణ చేస్తూ ఉత్సవ విగ్రహాలను మోసుకొచ్చి సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై కూర్చోబెట్టారు. ఇంతకుముందు వేద పండితులు రథాన్ని వివిధ రకాల అలంకరణ సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరించి రథ సంప్రోక్షణ, రథాంగ హెూమాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలు రథంపై ఆసీనమైన వెంటనే భక్తులు జయ జయ ద్వానాల నడుమ రథాన్ని లాగారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, అన్నదానం నిర్వహించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నందకిషోర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీకే రాము, నాయకులు దుర్గా నవీన్, వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప, ఆకుల సూర్యనారాయణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**



ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా కరెస్పాండెంట్ చాంద్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి చిన్నారులు శ్రీకృష్ణుని,గోపికల వేషధారణ, తదుపరి ఉట్టి కొట్టుట లాంటి కార్యక్రమాలు చూపురాలను ఎంతగానో అలరించాయి. అనంతరం ప్రతిభ కల్పిన చిన్నారులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న సత్య కుమార్ యాదవ్**

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



ముదిగుబ్బ మండల వ్యాప్తంగా శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన ముదిగుబ్బ బస్ షెల్టర్ లో శ్రీ ప్రబోధానంద సేవాసమితి ఏర్పాటుచేసిన మండపంలో శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేశారు. శ్రీ ప్రబోధానంద స్వామి భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఇదేవిధంగా గ్రామాల్లో ప్రజలు ఇంటింటా చిన్ని కృష్ణుడు పాదాలు వేసి చిన్ని కృష్ణుడి విగ్రహాలకు మహిళలు గృహాలలో పూజలు చేసి, విష్ణు దేవాలయాలను దర్శించుకున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ముదిగుబ్బ బస్టాండులో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి విగ్రహాన్ని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించినట్లు తెలిపారు. ఇంటింటా పండుగలు మన సాంప్రదాయాల గౌరవాన్ని నిలబెట్టడమే కాకుండా సామాజిక ఐక్యతకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. సాయంత్రం వేళ శ్రీకృష్ణుడి మండపంలో చిన్నారులు శ్రీకృష్ణ గోపికల వేషాధారణలతో సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయేలా నృత్యాలు చేశారు. మంత్రి సత్య కుమార్ వెంట ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ, బిజెపి సీనియర్ నాయకుడు సోమల ప్రకాష్ నాయుడు, టిడిపి నాయకులు కోట్ల మనోజ్, ప్రబోధానంద సేవా సమితి సభ్యులు గోల్డ్ రత్నం, కృష్ణమూర్తి, చిన్నప్ప తదితరులు ఉన్నారు.

## ఉత్తమ..ప్రతిభఅవార్డ్.అందుకున్న .మార్కాపురం ఎక్సైజ్ సీఐ. ఎం.వెంకటరెడ్డి

**ప్రజాభూమి మార్కాపురం**



స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా మార్కాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎమ్.వెంకటరెడ్డి అందించిన ఉత్తమ సేవ కు గుర్తింపు గా ఉత్తమ ప్రతిభ పురస్కారం ను ఎక్సైజ్ కమీషనర్,డైరెక్టర్ చేతుల మీదుగా స్వీకరించడం అయినది. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి కి మార్కాపురం డివిజన్లో పలువురు ఎక్స్చేంజ్ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

## ఎంరదో మహానుభావుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రం

**ఎల్ఐసి డివిజనల్ సీనియర్ మేనేజర్ డా సుధాకర్ బాబు**

**ప్రజాభూమి మచిలీపట్నం**



ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, దానిని మనం సఫలం చేసుకోవాలని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ డా. సుధాకర బాబు అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ డా. సుధాకర బాబు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయ జెండాను గౌరవించవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని చెప్పారు. కుల, మతాలకు, ప్రాంతీయ తత్వాలకు అతీతంగా దేశమంతా కలిసికట్టుగా జరుపుకునే పండుగ స్వాతంత్ర్యదినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మరియు కృష్ణ జిల్లాలకు చెందిన 24 బ్రాంచీ లకు చెందిన ఎల్ఐసి అధికారులు,సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడి దర్శించుకున్న వెన్నెల అప్పారావు....

**ప్రజా భూమి, అనకాపల్లి జిల్లా ప్రతినిధి**



, పరవాడ మండల కేంద్రమైన..వెన్నిలపాలెం పంచాయతీ గొల్లలపాలెం గ్రామంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా, కృష్ణుడి ఆలయానకు దర్శించుకున్న.వెన్నిలపాలెం గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు. ఆయనతోపాటు ఆలయానకు భక్తులు విచ్చేసి. భక్తులు కృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం ప్రసాదాలు కూడా భక్తులకు అందుబాటులో ఉండేలాగా. ఆలయ కమిటీ సభ్యులు కార్యకర్తలు అలాగే వార్డు మెంబర్లు సభ్యులు. బొబ్బిలి సత్యనారాయణ. వెన్నెల అయ్యబాబు. గబాల సన్యాసిరావు. పైల రేగావరావు. మాసవరపు దేముడునాయుడు . వెన్నెల సింహాద్రి. తనంతరం పాల్గొని. అన్నసంతర్పణ పరిగణించారు. శ్రీకృష్ణ ఆలయం సమీపంలో సాయంత్రం చిన్న పిల్లలు చేత చిన్న కృష్ణుడి వేషధారణలో పిల్లలు, గోపికల వేషధారణలో ఆకట్టుకుంటున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంతో కూడా సంబరాలు జరుపుకున్నారు.

## భారతీయ స్టేట్ బ్యాంక్ జూనియర్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి మేడిగ గణేష్ కుమార్

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం భారతీయ స్టేట్ బ్యాంక్ వారు విడుదల చేసిన జూనియర్ అసోసియేట్ వెయిటింగ్ లిస్ట్ – 1) ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఎన్ ఐ ఏ సి ఈ నందు శిక్షణ పొందిన మేడిగ గణేష్ కుమార్ రోల్ నంబర్ :3321017979) బ్యాంక్ జూనియర్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కొతేర్వ కాశిరెడ్డి తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థి గణేష్ కుమార్ మాట్లాడుతూ నాన్ మ్యాథ్స్ విద్యార్థి అయినా తనకు మన దేశం లో అతి పెద్ద బ్యాంక్ లో ఉద్యోగం సాధించదానికి కారణం కేవలం నేతాజీ ఇన్స్టిట్యూట్ అధ్యాపకుల బోధన మెలుకువలు, అర్థమెటిక్ , రీజనింగ్ లో తారక్, కాశిరెడ్డి సర్ అందించిన షార్ట్ కట్ మెథడ్స్ , స్పీడ్ మ్యాథ్స్ ట్రిక్స్ చాలా దోహదపడ్డాయని తెలిపారు. కాగా ఇటీవల గణేష్ కుమార్ యూనియన్ బ్యాంక్ నందు లోకల్ బ్యాంక్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. ఈ సంవత్సరం లో గణేష్ కుమార్ కి ఇది రెండవ బ్యాంక్ ఉద్యోగం కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన గణేష్ ను ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి,రమణారెడ్డి,రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

## వక్తృత్వ పోటీలో విద్యార్థిని షేక్ ఫర్హాన కు.ద్వితీయ స్థానం

**ప్రజాభూమి మర్కాపురం**



మార్కాపురం జిల్లా పరిషత్ బాలికలఉన్నతపాఠశాలవిద్యార్థినికి ద్వితీయ బహుమతి. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం కనీసం అవగాహన. అనే అంశంపై జూలై 25 న ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి. వక్తృత్వ. పోటీలోమార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని షేక్ ఫర్హాన ద్వితీయ స్థానం పొంది రూ 5000.00 నగదు బహుమతి సాధించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంగోలులో జరిగిన బహుమతి. ప్రధానోత్సవ. కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి అందుకొన్నది. రూ 5000.00 నగదు బహుమతి తోపాటు ప్రశంసా పత్రం శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల సిబ్బంది షేక్ ఫర్హాన ను అభినందించారు.

## వైయస్సార్సీపి యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గాయం శ్రీనివాస రెడ్డి.

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గాయం శ్రీనివాస్ రెడ్డినియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో కొనసాగుతూ ఉన్నారు. ఈయన స్వస్థలం తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామం. ఈ సందర్భంగా గాయం మాట్లాడుతూ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తనపై ఎంతో నమ్మకంతో నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి కి, అలాగే నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గత 16 మాసాల ఎన్ డి ఏ పాలనపై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర స్థాయిలో అసంతృప్తి నెలకొందని అన్నారు. ఎన్నికల ముందు ఒక మాట అనంతరం ఒక మాట మాట్లాడడం చంద్రబాబుకు మొట్టమొదటి నుండి ఉన్న అలవాటేనని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగిందని అన్నారు. నాటి వైసిపి ప్రభుత్వం అమలు పరచిన అనేక పథకాలను ప్రజలలోకి తీసుకపోకపోవడం వల్లనే గత ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలైందని ఆయన గుర్తించారు.